RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNALISM




గుంటూరు, సంపుటి : 03 సంచిక : 181 | శనివారం 14 - 3 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 181 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 14 SATURDAY MARCH 2026 | PAGES : 8 | Rs :2-00

## అమరావతిలో బిట్స్ పిలాని ఏఐ క్యాంపస్.. ప్లాన్లను పరిశీలించిన మంత్రి నారా లోకేశ్

అమరావతి :ఏపీ రాజధాని అమరావతిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించతలపెట్టిన బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (దీఖూ) పిలాని 'ఏఐ ప్లస్ క్యాంపస్' నిర్మాణ ప్లాన్లను రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నేడు పరిశీలించారు. ఉండవల్లిలోని నివాసంలో బిట్స్ ప్రతినిధులు సిద్ధార్థ బెనర్జీ, ఎన్.చెన్నవీర్, బీఎస్ సహాని మంత్రి నారా లోకేశ్ ను కలిసి క్యాంపస్ నిర్మాణ ప్రణాళికలను వివరించారు. నిర్మాణ ప్లాన్లను, డిజైన్లను ప్రదర్శించారు.ఈ సందర్భంగా బిట్స్ ప్రతినిధులు మాట్లాడుతూ, రెండు దశల్లో 7 వేల మంది విద్యార్థులకు విద్యనందించేలా ఈ క్యాంపస్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు. రానున్న ఐదేళ్లలో దీనిపై రూ.1,000 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించారు. దేశంలోనే తొలి ఏఐ క్యాంపస్‌గా దీనిని తీర్చిదిద్దుతున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతకు అనుగుణంగా అత్యాధునిక టెక్నాలజీతో దీనిని నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు.క్యాంపస్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, రోబోటిక్స్ వంటి కోర్సులతో పాటు వ్యవసాయం, వాతావరణం, ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన కోర్సులను కూడా ప్రవేశపెట్టనున్నట్లు




వివరించారు. పర్యావరణహితంగా గ్రీన్ బిల్డింగ్, పునరుత్పాదక ఇంధన విధానాలతో నిర్మాణం చేపడుతున్నామని, పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని తెలిపారు. ప్లాన్లను పరిశీలించిన మంత్రి లోకేశ్ సంతృప్తి వ్యక్తం చేశారు. క్యాంపస్ నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రారంభించాలని వారికి సూచించారు.

## అమరావతి సీడ్ యాక్సెస్ రోడ్డు పనుల్లో భూ సమస్య ఉంది: మంత్రి నారాయణ

అమరావతి :ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో అత్యంత కీలకమైన సీడ్ యాక్సెస్ రోడ్డు పనులను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉండవల్లి వద్ద బకింగ్‌హామ్ కెనాల్‌పై నిర్మిస్తున్న అత్యాధునిక స్టీల్ బ్రిడ్జ్ పనులను పర్యవేక్షించిన ఆయన, రాజధాని కనెక్టివిటీపై కీలక ప్రకటనలు చేశారు.సీడ్ యాక్సెస్ రోడ్డును మంగళగిరి ప్రధాన రహదారికి అనుసంధానించే క్రమంలో ఇంకా 4.5 ఎకరాల భూమికి సంబంధించిన సమస్య పెండింగ్‌లో ఉన్నట్లు మంత్రి తెలిపారు. ఈ భూమిని సేకరించేందుకు ప్రభుత్వానికి చట్టపరంగా అవకాశం ఉన్నప్పటికీ, రైతులకు మరో నెల రోజుల పాటు వెసులుబాటు కల్పిస్తున్నట్లు ప్రకటించారు. ఏప్రిల్ 9 నాటికి రైతులు స్వచ్ఛందంగా భూసమీకరణకు ముందుకు రాకుంటే, ప్రభుత్వం తప్పనిసరి పరిస్థితుల్లో భూసేకరణ చేపట్టాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రాజధాని అభివృద్ధి దృష్ట్యా రైతులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.స్టీల్ బ్రిడ్జి పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయని... ఈ నెలాఖరుకల్లా పనులు



పూర్తి చేస్తామని నిర్మాణ సంస్థలు హామీ ఇచ్చాయని మంత్రి తెలిపారు. బకింగ్‌హామ్ కెనాల్ కంటే ముందుగా గుంటూరు ఛానల్, కొండవీటి వాగులపై మరో రెండు స్టీల్ బ్రిడ్జిలు రానున్నాయని... ఇవి కూడా పూర్తి అయితే సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణం పూర్తయినట్టేనని చెప్పారు.

## హిడ్మాను చిత్రహింసలకు గురి చేసి చంపేశారు: దేవ్‌జీ



హైదరాబాద్: మాజీ మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ (తిప్పిరి తిరుపతి) లొంగిపోయిన సంగతి తెలిసిందే. ఆయుధాలను వదిలేసి ఆయన జన జీవన స్రవంతిలో కలిసిపోయారు. ఆయన ఈరోజు ఒక మీడియా ప్రతినిధితో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. హిడ్మా లొంగిపోతానని చెప్పినప్పుడు తాము వారించామని, అయితే పోలీసుల ట్రాప్‌లో పడి ఆయన ప్రాణాలు కోల్పోయారని దేవ్‌జీ అన్నారు. హిడ్మాది వంద శాతం బూటకపు ఎన్‌కౌంటర్ అని, ఆయనను చిత్రహింసలకు గురిచేసి చంపేశారని ఆయన ఆరోపించారు. 'ఆపరేషన్ కగార్' సమయంలో బస్వరాజు చేసిన విజ్ఞప్తిని కేంద్రం పట్టించుకోకపోవడం వల్లే ప్రతిఘటన అనివార్యమైందని, ఆ పోరాటంలోనే బస్వరాజును కోల్పోయామని వెల్లడించారు.మరోవైపు, అగ్రనేత గణపతి గురించి స్పందిస్తూ.. 2023లో జరిగిన కేంద్ర కమిటీ సమావేశంలో ఆయనను చివరిసారిగా చూశానని, ఆ తర్వాత ఆయనతో సంబంధాలు లేవని దేవ్‌జీ స్పష్టం చేశారు. సమాజంలో దోపిడీ రూపం మార్చుకుందే తప్ప తొలగిపోలేదని... దోపిడీ ఉన్నంత కాలం ఉద్యమం కొనసాగుతుందని ఆయన వ్యాఖ్యానించారు. మావోయిస్టు పార్టీపై నిషేధాన్ని ఎత్తివేసి, జైళ్లలో ఉన్న వారిని రాజకీయ ఖైదీలుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాజకీయ పదవుల కోసం తాను ఎన్నికల్లో పోటీ చేయబోనని, చట్టం పరిధిలోనే ఉండి ప్రజా సమస్యలపై పోరాడతానని దేవ్‌జీ ప్రకటించారు.

## అమిత్ షాకు కేటీఆర్ లేఖ



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బినామీ కంపెనీ కేఎల్ఎస్ఆర్ ఇన్‌ఫ్రాటెక్‌పై కేసులను ప్రభుత్వం తారుమారు చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి బినామీ వ్యాపారాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ మేరకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు కేటీఆర్ లేఖ రాశారు. ఈ లేఖ ప్రతులను కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్, అర్జున్ రామ్ మేఘవాల్‌లకు కూడా పంపించారు. తెలంగాణలో శాంతిభద్రతలు దిగజారాయని ఆ లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. కేఎల్ఎస్ఆర్ సంస్థపై కేసులు నమోదు కాగా, విచారణ వేళ ముఖ్యమంత్రి ఆదేశాలతో ప్రభుత్వం సాక్ష్యాధారాలను తారుమారు చేసిందని ఆరోపించారు. సాక్ష్యాలు పోయాయని చెప్పడం దారుణమని అన్నారు. అధికారులపై ముఖ్యమంత్రి ఒత్తిడి తెచ్చి సాక్ష్యాలను మాయం చేయించారని మండిపడ్డారు.రాష్ట్రంలో విచారణ సంస్థలు, పోలీసులను నమ్మే పరిస్థితి లేదని అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పోయే పరిస్థితి వచ్చిందని అన్నారు. కేఎల్ఎస్ఆర్ కంపెనీ దివాలా తీసినా రేవంత్ రెడ్డి కాంట్రాక్టులు కేటాయించడం సరికాదని అన్నారు. ఈ సంస్థపై విచారణ జరగాలని, అది నిష్పక్షపాతంగా జరగాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేంద్ర ఏజెన్సీలు విచారణ చేయాలని సుప్రీంకోర్టు సూచించినా రాష్ట్రం పట్టించుకోలేదని అన్నారు.

## వంటగ్యాస్ కొరత ఆందోళనలు... మరోసారి స్పందించిన కేంద్రం



హైదరాబాద్: ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో దేశంలో వంట గ్యాస్ కొరత ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. మున్ముందు ధర మరింత పెరుగుతుందనే ఆందోళనతో గృహ వినియోగదారులు గ్యాస్‌ను కొనుగోలు చేయడానికి బారులు తీరుతున్నారు. అసలు, గ్యాస్ దొరుకుతుందా, లేదా అనే భయాలు కూడా ప్రజల్లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో వంటగ్యాస్ కొరత ప్రచారంపై కేంద్ర ప్రభుత్వం మరోసారి స్పందించింది. వంటగ్యాస్ గురించి ఆందోళన అవసరం లేదని స్పష్టం చేసింది.అవసరం లేకపోయినా ఆందోళనలతో బుక్ చేయవద్దని సూచించింది. దేశంలో గృహ అవసరాలకు తగిన వంటగ్యాస్ అందుబాటులో ఉందని వెల్లడించింది. ఉత్పత్తిని పెంచాలని కంపెనీలను కూడా ఆదేశించినట్లు తెలిపింది. ఈ మేరకు పెట్రోలియం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాతశర్మ మీడియాతో మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా వంటగ్యాస్ కొరత లేకుండా ఉండేందుకు ఎల్పీజీ ఉత్పత్తిని సుమారు 30 శాతం పెంచినట్లు తెలిపారు.చమురుశుద్ధి కర్మాగారాలలో తగినంత ముడిచమురు నిల్వలు ఉన్నాయని ఆమె తెలిపారు. ప్రభుత్వం పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తోందని అన్నారు. గ్యాస్ కొరత లేకుండా కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని అన్నారు. దేశంలో, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ నిల్వలు ఉన్నాయని ఆందోళన అవసరం లేదని కేంద్రం రెండు రోజుల క్రితం కూడా ప్రకటించింది.

## ఏపీ హైకోర్టు జడ్జిగా జస్టిస్ లిసా గిల్ ప్రమాణస్వీకారం



అమరావతి :ఆంధ్రప్రదేశ్ న్యాయరంగంలో ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ లిసా గిల్ ప్రమాణ స్వీకారం చేశారు. అమరావతిలో జరిగిన ఈ వేడుకలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకుర్ ఆమెతో ప్రమాణం చేయించారు. జస్టిస్ లిసా గిల్ నియామకం రాష్ట్ర న్యాయ చరిత్రలో ఒక మైలురాయిగా నిలవబోతోంది.ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ఈ ఏడాది ఏప్రిల్ 24వ తేదీన పదవీ విరమణ చేయనున్నారు. ఆయన తర్వాత జస్టిస్ లిసా గిల్ ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చరిత్రలోనే తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా ఆమె సరికొత్త రికార్డు సృష్టించనున్నారు. న్యాయరంగంలో ఆమెకు ఉన్న అపారమైన అనుభవం, అందించిన సేవలను గుర్తించి ఉన్నత న్యాయస్థానం ఈ కీలక బాధ్యతలను ఆమెకు అప్పగించినట్లు తెలుస్తోంది.ఈ నియామకం ద్వారా ఏపీ హైకోర్టులో మహిళా ప్రాతినిధ్యం పెరగడమే కాకుండా, రాబోయే రోజుల్లో న్యాయ వ్యవస్థలో మరిన్ని కీలక మార్పులు వచ్చే అవకాశం ఉందని న్యాయ నిపుణులు భావిస్తున్నారు.

## పార్టీ ఫిరాయింపులు... రాహుల్ గాంధీకి హరీశ్ రావు లేఖ



హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ రాజ్యాంగం చేతబట్టి దేశమంతా నీతిసూత్రాలు చెబుతున్నారని, కానీ ఆ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణలో మాత్రం ప్రభుత్వం మరోలా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. పార్టీ ఫిరాయింపుల విషయంలో రాహుల్ గాంధీపై, కాంగ్రెస్ పార్టీ తీరుపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఈ మేరకు రాహుల్ గాంధీకి లేఖ రాశారు.ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతామని మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ చెప్పిందని గుర్తు చేశారు. అలాగే రాహుల్ గాంధీ కూడా దేశమంతా నీతిసూత్రాలు చెబుతున్నారని అన్నారు. కానీ తెలంగాణలో రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతోందని అన్నారు. ఫిరాయింపులను ప్రోత్సహించడమే రాజ్యాంగాన్ని రక్షించడమా అని ఎద్దేవా చేశారు. ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని అవకాశవాదం కోసం ఉపయోగించుకుంటున్నారని మండిపడ్డారు.

## గ్యాస్, పెట్రోల్ కొరతకు కేంద్రానిదే బాధ్యత...

### సామాన్యులు ఇబ్బంది పడుతున్నారు: పొన్నం ప్రభాకర్

హైదరాబాద్: ప్రస్తుతం నెలకొన్న గ్యాస్, పెట్రోల్ కొరతకు కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే కారణమని తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా విమర్శించారు. కేంద్రం అనుసరిస్తున్న విధానాల వల్ల సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారని ధ్వజమెత్తారు.దేశంలో నెలకొన్న గ్యాస్, పెట్రోల్ కొరతకు కేంద్రానిదే పూర్తి బాధ్యతని, అంతర్జాతీయంగా యుద్ధ వాతావరణం ఉన్న నేపథ్యంలో కేంద్రం తక్షణమే స్పందించి సరఫరాను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. తెలంగాణ నుంచి కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు ఈ కొరతపై రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని, వారు తమ బాధ్యతను విస్మరిస్తున్నారని విమర్శించారు.మూసీ నదిని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వానికి ఒక స్పష్టమైన విజన్ ఉందని, ఈ ప్రాజెక్టుపై ఉన్న అన్ని అనుమానాలను పీపీటీ ద్వారా నివృత్తి చేస్తామని తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతాల్లోని నిర్వాసితులకు ప్రభుత్వం అన్ని విధాలా న్యాయం చేస్తుందని, వారిని ఇబ్బంది పెట్టే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. మహాత్మా గాంధీ మనవడు తుషార్ గాంధీకి మూసీ ప్రాజెక్టుపై ఎవరో తప్పుడు సమాచారం ఇచ్చారని, అందుకే ఆయన ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు కనిపిస్తోందని



అభిప్రాయపడ్డారు.బీజేపీకి రాష్ట్రంలో ఒక అజెండా, దేశంలో మరో అజెండా ఉందని పొన్నం ప్రభాకర్ ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని, బీఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సుల ప్రవేశం అనేది కేంద్ర ప్రభుత్వ నిర్ణయమని, దీనిపై అనవసర రాద్ధాంతం చేయవద్దని సూచించారు.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం
ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## విదేశాంగ నీతిలో తప్పటడుగులు..

'మేము నిటారుగా నిల్చుంటాం. ఎవరిముందూ తలవంచం. మా మిత్రులందరికీ స్నేహహస్తం అందుబాటులో ఉంటుం. మా వ్యవహారాల్లో ఎవరి జోక్యాన్ని సహించం'. 1982లో నాటి భారత ప్రధాని ఇందిరాగాంధీ అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్య ఇ. భారత్‌ను అమెరికా శిరంలో చేరాలని ప్రెసిడెంట్ రీగన్ చేసిన ప్రతిపాదనకు ఇంర నిష్కర్షగా చెప్పిన సమాధానం అ. ఆమె ఈ మాటల్ని ఎక్కడో అనలేదు. తన అమెరికా పర్యటనలో, సాక్షాత్తు రోనాల్డ్ రీగన్ సమక్షంలోనే అమెరికా, రష్యాల మధ్య సాగుతున్న ప్రచ్ఛన్న యుద్ధంలో-- తాము ఎవరి పక్షమూ వహించబోమని, దౌత్యపరంగా తమది తటస్థ వైఖరి అని కుండ బద్దలు కొట్టినట్లు చెప్పారు ఇంర.దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మొదలుకొని, అటల్ బిహారీ వాజపేయి వరకు, మధ్యలో దేశ ప్రధానులుగా కాంగ్రెస్ పార్టీ వారున్నా, కాంగ్రెసేతర పార్టీలకు చెందిన వారెవరున్నా.. భారతదేశ విదేశాంగ విధానం సుదృఢంగా అలీన విధానం (నాన్ అలైన్డ్) గానే కొనసాగిం. నిజానికి ఆనాటి భారత్ నేటి మాదిరిగానే ప్రబల ఆర్థికశక్తిగా లేదు. పేదరికం, అవిద్య, నిరుద్యోగం వంటి ఎన్నో సామాజిక, ఆర్థిక రుగ్మతలతో దేశం సతమతమవుతోం. అయినప్పటికీ అన్న వస్త్రాల కోసమో, అణ్వాయుధాల కోసమో భారత్ ఎవరిముందూ తలవంచలేదు. దేశాన్ని ఎవరు ఏలుతున్నా.. వారు ఏకపక్షంగా తమకు తోచినట్టుగా నిర్ణయాలు తీసుకోలేదు. సొంత పార్టీ నేతలను, దేశంలోని ప్రధాన రాజకీయ పార్టీల నేతలను కలుపుకుని అందరి సలహాలు, సూచనల మేరకు విదేశాంగ విధానాన్ని తీర్చిద్దారు. ప్రధానంగా దేశ ప్రయోజనాలు, మరీ ముఖ్యంగా ప్రపంచ మానవాళి శాంతి సౌభాగ్యాలకు దోహదం చేసే విదేశాంగ విధానాన్ని అనుసరించారు. కొన్ని సందర్భాలలో విదేశాంగనీతిలో రాజీపడవలసిన అనివార్యత ఏర్పడినా.. దేశ ప్రయోజనాల్ని ఎవరూ ఎన్నడూ పణంగా పెట్టలేదు. ఫలితంగానే నిన్నమొన్నటి వరకూ.. 'భారత' కీర్తి ప్రతిష్ఠ అంతర్జాతీయంగా సమున్నత స్థాయికి తీసుకువెళ్లగగారు.అయితే, ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో నడుస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గత కొన్నేళ్లుగా అనుసరిస్తున్న ఏకపక్ష విదేశాంగ విధానంతో అంతర్జాతీయంగా మన దేశ ప్రతిష్ఠ మసకబారిం. దేశ ప్రయోజనాలు దెబ్బతింటున్నాయి. భారతదేశం అనుసరించే విదేశాంగ విధానాన్ని ఒకప్పుడు వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తి (స్ట్రాటజిక్ అటానమీ)గా చెప్పుకొనేవారు. దానివల్లనే దక్షిణాసియా దేశాలకు భారత్ ప్రాంతీయ నాయకత్వం వహించే స్థితికి చేరిం. కానీ, నేడు భారత విదేశాంగ విధానంలో స్పష్టత లోపించిం. ప్రత్యర్థి దేశాలకంటే వెనుకబడిపోయిం. అంతర్జాతీయంగా అనేక అవకాశాలు కోల్పోయిం. చివరకు-- నేడు భారత్ ఎవరిపక్షం ఎందుకు వహిస్తున్నదో, దానివల్ల సాధిస్తున్న ప్రయోజనాలేమిటో చెప్పలేని పరిస్థితులు నెలకొన్నాయి.'ఎలాంటి స్నేహితులు ఉండాలో ఎంచుకొనే అవకాశం మీకు ఉం. కానీ పొరుగున ఎవరు ఉండాలో నిర్ణయించడం మీ చేతుల్లో ఉండదు' అనేవారు అటల్‌బిహారీ వాజపేయి. ఆ కారణంగానే ఒక్క పాకిస్థాన్ మినహా మిగతా పొరుగు దేశాలతో వాణిజ్య, దౌత్య, సాంస్కృతికపరంగా చక్కటి సంబంధాలు నెలకొల్పడానికి ఆయన ప్రాధాన్యం ఇచ్చారు. భారత్ తనకు మించిన స్థాయిలో నేపాల్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్, శ్రీలంక, మాల్దీవులకు అన్ని రకాలుగా సాయం చేసిం. అఫ్ఘానిస్థాన్, బంగ్లాదేశ్‌లను దాదాపుగా ఒంటిచేత్తో పునర్నిర్మాణం చేసిం. అఫ్ఘానిస్థాన్ పార్లమెంట్ భవనం నిర్మాణం మొదలుకొని రోడ్లు, డ్జిలు, టెలిఫోన్ వ్యవస్థ వరకు అనేక రంగాలలో సాయం చేసిం. 1971--72లో తూర్పు పాకిస్థాన్ విముక్తమై బంగ్లాదేశ్‌గా అవతరించడానికి పాకిస్థాన్‌తో యుద్ధమే చేసిన భారత్.. ఆనాడు బంగ్లాదేశ్ శరణార్థులకు చోటిచ్చిం. వారి ఆకలి దప్పులు తీర్చడానికి దేశ ప్రజలపై అదనపు పన్నులు వేసిం. శ్రీలంకలో వేర్పాటువాదాన్ని అణచడానికి భారత్ తన సైన్యాన్నే (ఇండియన్ పీస్ కీపింగ్ ఫోర్స్-- ఐపీకేఎఫ్) పంపిం. పొరుగు దేశాలైన మయన్మార్, మాల్దీవులకు సైతం సాయపడిం. కేంద్రంలో ఎవరు అధికారంలో ఉన్నా.. ఇదొక నిరంతర ప్రక్రియలా కొనసాగిం.నేడు 'నైబర్ హుడ్ ఫస్ట్' కాస్తా.. 'నైబర్ హుడ్ ఫర్‌గెట్'గా మారిం. భారత్‌ను ద్వేషించే దేశాలలో పాకిస్థాన్ సరసన బంగ్లాదేశ్ చేరిపోయిం. బంగ్లాదేశ్ పూర్తిగా చైనా చెప్పుచేతల్లోకి వెళ్లిపోయిం. హసీనా ప్రభుత్వ పతనం అనంతరం బంగ్లాదేశ్‌లో చైనా భారీగా పెట్టుబడులు పెట్టిం. మోంగ్లా ఓడరేవును, తీస్థా నదీ ముఖద్వారాన్ని చైనా అభివృద్ధి చేస్తోం. నేపాల్, శ్రీలంక, మాల్దీవులతో సైతం భారత్ సంబంధాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఏదో సామెత చెప్పినట్లు.. సొమ్మూ పోయి, శని పట్టడానికి కారణం-- మన దౌత్యనీతిలో వచ్చిన మార్పే! పొరుగు దేశాలతో పరస్పర సహకారం, గౌరవం ఇచ్చిపుచ్చుకుంటూ స్వప్రయోజనాలను కాపాడుకోవలసిన దౌత్య విధానంలో రాజకీయాలు జొరబడడం వల్ల.. సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. బంగ్లాదేశ్‌లో అవామీలీగ్ నేత షేక్ హసీనాతో అనుబంధం పెంచుకోవడం వల్ల అమెను వ్యతిరేకించే బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ చైనాకు దగ్గరయిం. అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ అధినేత తారిక్ రెహ్మాన్ చైనాకు తమ దేశపు తలుపులు బార్లా తెరిచాడు. అమెరికా విషయంలో కూడా ప్రధాని నరేంద్రమోదీ ఈ విధంగానే వ్యవహరించారు. ట్రంప్‌ను గెపించాలని ఆ దేశం వెళ్లి ఇండియన్ డయాస్పోరాకు పిలుపునిచ్చారు. పోనీ ట్రంప్ ఆ మేరకు నరేంద్రమోదీ పట్ల, భారత్ పట్ల కృతజ్ఞత చూపించాడా అంటే అదీలేదు. భారత్‌పై ఏకపక్షంగా టారిఫ్‌లు భారీగా ఛించాడు. రష్యా నుంచి ముడి చమురు కొనుగోలుపై ఆంక్షలు విధించాడు. ఇరాన్ నుంచి కూడా చమురు దిగుమతి చేసుకోరాదని అంతకుముందే హెచ్చరించాడు. పైగా, అమెరికా ఆంక్షలకు తలొగ్గిన ఫలితంగా.. భారత మార్కెట్లను అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు ముంచెత్తబోతున్నాయి. దాంతో, భారత రైతాంగం పరిస్థితి ప్రశ్నార్థకం కావడం ఖాయం.ఇటీవల విశాఖలో జరిగిన నేవీ ఫీట్‌లో పాల్గొని స్వదేశానికి బయలుదేరిన ఇరాన్ ఓడను హిందూ మహాసముద్రంలో అమెరికా అత్యంత అమానుషంగా ముంచేసిన ఘటనపై భారత్ నోరు మెదపలేదు. తమ అతిని ఆ విధంగా చేయడమేమిటని అమెరికాను ప్రశ్నించలేదు. హిందూ మహాసముద్రంలో దొంగచాటుగా అమెరికా తన జలాంతర్గాములను మోహరిస్తే దానిని తప్పని ఖండించలేదు. ఇక, ఇరాన్ అధినేత ఖొమేనీ హత్య జరిగిన ఆరు రోజుల అనంతరం భారత్ దౌత్యాధికారి ఒకరు ఢిల్లీలోని ఇరాన్ కాన్సులేట్‌కు వెళ్లి మొక్కుబడి సంతాపం తెపి వచ్చారు. ఈ దాడి ఘటనపై మన దేశాధినేత నోరు మెదపకపోవడం ఆశ్చర్యం. ఇరాన్ వద్ద అణ్వస్త్రాలు ఉండి ఉంటే.. ఈ పాటికే వాటిని ప్రయోగించి ఉండేది. ఆయా దేశాలను నాశనం చేయడానికి అమెరికా బూచీగా చూపించే అంశం-- అణ్వాయుధాలు కగి ఉండడం. దీనిని కూడా ఇండియా ప్రశ్నించలేకపోయిం. అన్నిటికంటే ముఖ్యంగా.. ఇరాన్‌తో యుద్ధానికి సిద్ధపడిన ఇజ్రాయెల్ దేశంలో, మన ప్రధాని నరేంద్రమోదీ పర్యటించడమే ఆశ్చర్యం. ఇజ్రాయెల్‌ను పర్యటించిన ఏకైక భారత ప్రధాని ఇప్పటివరకు ఒక్క మోదీయే. ఈ పర్యటనలో ప్రధాని మోదీ.. హమాస్‌తో ఇజ్రాయెల్ జరిపిన యుద్ధంలో చనిపోయిన 1,219 ఇజ్రాయెలీలకు సంతాపం వ్యక్తం చేశారేతప్ప, ఇప్పటివరకు అసువులు బాసిన 70 వేల మం పాలస్థీనీయుల పట్ల చుక్క కన్నీరు కూడా కార్చలేకపోయారు. మోదీ ప్రభుత్వం

# గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ముందస్తు వ్యాక్సిన్



రాయల్ జర్నలిజం (దర్శి)మార్చి 13 :ఆరోగ్యమే మహాభాగ్యం అని మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు క్యాన్సర్ నివారణ ముందస్తు వాక్సిన్ ఉచితంగా అందజేయడం మనకు మహాభాగ్యందర్శి మండలం, చందలూరు గ్రామంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం నందు శుక్రవారం 14 ఏళ్ల బాలికలకు ఉచిత హెచ్పీవీ టీకా ప్రారంభించిన దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ గారు. డా. లక్ష్మీ గారితో పాటు డా. బ్లెస్సి, డా. శ్రీనివాసులు, డా. సురేఖ తదితరులు ఉన్నారు.ఈసందర్భంగా డా. లక్ష్మీ మాట్లాడుతూ.... గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ముప్పు నుంచి బాలికలను కాపాడేందుకు హెచ్‌పి వి టీకా తప్పనిసరి అని డా. లక్ష్మీ తెలిపారు.చదువు పట్ల, ఆదాయం పట్ల ఎంతైతే శ్రద్ధ వహిస్తామో ఆరోగ్యం పట్ల కూడా అంతే శ్రద్ధ కనపరచాలని హెచ్‌పి వి వ్యాక్సిన్ ని ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని డాక్టర్ లక్ష్మీ వివరించారు. గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ నివారణ కు అవసరమైన ముందస్తు వాక్సిన్ యువతులకు అందజేయడం వరమన్నారు. ఎక్కువమంది మహిళలు క్యాన్సర్ బారిన పడి మరణించడం చూస్తున్నాము కానీ తొలిసారిగా మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు కోటి 20 లక్షల మంది యువతులకు ఈ వ్యాక్సిన్ అందజేయాలన్న లక్ష్యంతో దీనిని ప్రవేశపెట్టారు. మన విజనరీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు ప్రతి పీహెచ్సీలో ఈ వ్యాక్సిన్ అందజేయడం జరుగుతుందని ఇది అందరూ వినియోగించుకోవాలని ఎంతో చైతన్యంతో 14 సంవత్సరాల నిండిన ఆడపిల్లలు ఆరోగ్యమే మహాభాగ్యంగా భావించి ఈ వ్యాక్సిన్ ను తీసుకోవాలని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పిలుపునిచ్చారు. ఈ వ్యాక్సిన్ విలువ 4000 వరకు ఉంటుందని ఇది ఉచితంగా అందజేయడం అందరికీ ఆరోగ్యం అందించాలన్న మన ప్రభుత్వ లక్ష్యమేనని ఆమె వివరించారు. అందుకే ప్రతి ఒక్క మహిళ వ్యాక్సినేషన్ చేయించుకొని క్యాన్సర్ రాకుండా ముందస్తుగా జాగ్రత్త పడాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో దర్శి మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ, చందలూరు గ్రామ పార్టీ అధ్యక్షులు శెట్టినేని నాగమల్లేశ్వరరావు, జనసేన నాయకులు పుప్పాల పాపారావు, గొడుగు శ్రీను, అందం సత్యం, మరియు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, ఎ ఎన్ ఎంఎస్, ఆశావర్కర్లు తదితరులు ఉన్నారు.

# ఏపీలో పూర్వీకుల స్థలాల రిజిస్ట్రేషన్‌లో వీడిన చిక్కులు



రాయల్ జర్నలిజం మార్చి 13 : ఏపీలో పూర్వీకుల నుంచి వారసత్వంగా వస్తున్న వ్యవసాయేతర స్థలాల రిజిస్ట్రేషన్‌కు చిక్కుముడులు వీడాయి. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ స్థలాలను ఈజీగా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ఇకపై రిజిస్ట్రేషన్‌కు రెవెన్యూ శాఖ సర్టిఫికెట్ అవసరం లేదు. సెల్ఫ్ డిక్లరేషన్ ఇస్తే సరిపోతుందని ఏపీ ప్రభుత్వం తెలిపింది.. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారసత్వంగా పూర్వీకుల నుంచి వచ్చే వ్యవసాయేతర స్థలాల రిజిస్ట్రేషన్లకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఈ భూముల రిజిస్ట్రేషన్‌లకు సంబంధించిన వివాదాలకు పరిష్కరించేందుకు కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ మేరకు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయేతర (నాన్ యూఎల్‌బీ) స్థలాలకు సంబంధించి రిజిస్ట్రేషన్‌కు రెవెన్యూ శాఖ సర్టిఫికెట్ తప్పనిసరి కాదని తెలిపారు. అయితే స్థలం యజమానులు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. రాష్ట్రంలోని అన్ని రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రభుత్వం జారీ చేసిన ఈ మార్గదర్శకాలను అమలు చేయాలని ఆదేశించారు.చాలామందికి వారసత్వంగా పూర్వీకుల నుంచి వ్యవసాయేత భూములు వచ్చాయి. అయితే భూముల రిజిస్ట్రేషన్ చేసేందుకు హక్కు ఉన్నట్లు వీరి ఎలాంటి ఆధారాలు లేవు. అందుకే భవిష్యత్తులో చిక్కులు ఎదురవ్వకుండా రెవెన్యూ అధికారుల నుంచి యాజమాన్య హక్కు ఉన్నట్లుగా పొజిషన్ సర్టిఫికెట్ తీసుకురమ్మని రిజిస్ట్రార్లు అడుగుతున్నారు. అయితే రెవెన్యూ శాఖ నుంచి సర్టిఫికెట్ తీసుకోవడం ఇబ్బంది అవుతోంది. అందుకే ఈ ఇబ్బందులకు పరిష్కారంగా, వివాదాలను నివారించేందుకు ప్రభుత్వం కొత్తగా మార్గదర్శకాలను జారీ చేసింది..అంతేకాదు ఈ భూముల (గ్రామీణ ప్రాంతాల్లో పూర్వీకుల నుంచి సంక్రమించిన వ్యవసాయేతర స్థలాలు) రిజిస్ట్రేషన్ సమయంలో ఇంకో సూచన చేశార. అంతేకాదు ఈ ఆస్తి వారసత్వంగా వచ్చిందని, ఇతరులకు హక్కు లేదని, నిషేధిత జాబితా (22ఏ)లో లేదని కచ్చితంగా డాక్యుమెంట్‌లో స్పష్టంగా ప్రస్తావించాలి. రిజిస్ట్రేషన్ చేయబోయే స్థలానికి పూర్తి హక్కుదారు తామేనని సెల్ఫ్ డిక్లరేషన్ కచ్చితంగా ఇవ్వాల్సిందే. ఒకవేళ రిజిస్ట్రేషన్ సమయంలో తప్పుడు సమాచారం ఇచ్చినట్లు తేలితే సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటారని ప్రభుత్వం హెచ్చరించింది. అంతేకాదు రిజిస్ట్రార్లు ఆధార్ ఆధారంగా బయోమెట్రిక్ ధ్రువీకరణ తప్పనిసరి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఒకవేళ కుటుంబ వివాదాలు, ప్రభుత్వ భూమి అనే అనుమానాలు వస్తే కనుక ఆ భూమి రిజిస్ట్రేషన్ నిలిపివేస్తారు.. ఆ అధికారం అధికారులకు ఇచ్చింది ప్రభుత్వం. మొత్తం మీద ఏపీ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో పూర్వీకుల నుంచి సంక్రమించిన వ్యవసాయేతర స్థలాల రిజిస్ట్రేషన్‌పై కీలక నిర్ణయం తీసుకుంది.

# తొలి తెలుగు మహిళ కవయిత్రి : మొల్లమాంబ




రాయల్ జర్నలిజం ( ఒంగోలు) మార్చి 13 : సాహిత్యరంగంపై మొల్లమాంబ తనదైన ముద్ర వేశారని జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు కొనియాడారు. తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ 586వ జయంతి ఉత్సవం శుక్రవారం ప్రకాశం భవనంలో ఘనంగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారికంగా నిర్వహించిన ఈ ఉత్సవములో జిల్లా బిసి సంక్షేమ అధికారి నిర్మల జ్యోతి, బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, పలువురు కవయిత్రులు, శాలివాహన సంఘం ప్రతినిధులు పాల్గొని మొల్లమాంబ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ సాహిత్య రంగంలో మొల్లమాంబ సేవలను కొనియాడారు. ఒంగోలులో ఆమె విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు అధికార యంత్రాంగం తరపున సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. శాలివాహన సంఘము ఆధ్వర్యంలో ప్రకాశం భవనంలో ప్రత్యేక చలివేంద్రం ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సంస్కృతంలో ఉన్న రామాయణాన్ని తెలుగులోకి అందుబాటులోకి తీసుకురావటం మొల్లమాంబ ప్రతిభకు నిదర్శనం అన్నారు. బిసి సామాజిక వర్గాలకు ఆదరణ పథకం ద్వారా సబ్సిడీతో రుణాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నిర్మల జ్యోతి మాట్లాడుతూ మొల్లమాంబ జీవిత చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర రాష్ట్ర రచయితల సంఘం గౌరవ అధ్యక్షురాలు తేళ్ల అరుణ, ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి, ప్రకాశం జిల్లా అధ్యక్షురాలు పరాంకుశం కృష్ణవేణి, గాయని చల్లా నాగేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు. శాలివాహన సామాజిక వర్గానికి చెందిన ప్రముఖులైన ఐలాపురం వెంకయ్య, ' విక్కీ ' నాగేశ్వరరావు మృతికి సంతాపంగా ఈ కార్యక్రమంలో రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.

# ప్రకాశం జిల్లాలో పారఖ్ జాతీయ సర్వేక్షణ-2024 ఫలితాలపై అవగాహన శిక్షణ




**రాయల్ జర్నలిజం ( ఒంగోలు) మార్చి 13 :** పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో పారఖ్ జాతీయ సర్వేక్షణ--2024 ఫలితాలపై అవగాహన కల్పించే రెండు రోజుల శిక్షణా కార్యక్రమం ఒంగోలు నగరంలోని క్యూఐఎస్ కళాశాలలో ప్రారంభమైంది. ఈ శిక్షణ కార్యక్రమం మార్చి 13 నుండి 14 వరకు రెండు రోజుల పాటు నిర్వహించబడుతోంది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖాధికారి సి.వి. రేణుకా ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిర్వహించిన పారఖ్ సర్వేక్షణ ఫలితాలను పాఠశాల స్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల అభ్యాస నైపుణ్యాలను మెరుగుపరచడం అత్యంత అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీఈబీ కార్యదర్శి మద్రి శ్రీనివాసరావు , ఏఎంఓ నాగేంద్ర నాయక్ , మార్కాపురం డీవైఈఓ మావిళ్లపల్లి శ్రీను పాల్గొని ఉపాధ్యాయులకు మార్గదర్శనం చేశారు.జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లుగా డైట్ సీనియర్ లెక్చరర్లు విజయకృష్ణ , సర్దార్ పాపారాయుడు శిక్షణ అందిస్తున్నారు. వీరితో పాటు రిసోర్స్ పర్సన్లుగా సోమశేఖర్ , యామిని , శ్రీమతి పద్మశ్రీ కూడా శిక్షణలో పాల్గొని వివిధ అంశాలపై ఉపాధ్యాయులకు వివరించారు.ఈ రెండు రోజుల శిక్షణలో జిల్లాలోని వివిధ మండలాల నుండి మాండలిక విద్యాధికారులు (వీజూలు), క్లస్టర్ హెచ్‌ఎంలు, స్కూల్ అసిస్టెంట్లు మరియు ఎస్‌జీటీలు పాల్గొంటున్నారు. పారఖ్ జాతీయ సర్వేక్షణలో గుర్తించిన విద్యార్థుల అభ్యాస స్థాయిలు, లోపాలు మరియు వాటి ఆధారంగా పాఠశాలల్లో తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణలో చర్చించారు.ఈ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యాసాన్ని విశ్లేషించి, బోధన విధానాలను మెరుగుపరచడానికి అవసరమైన అవగాహన పొందుతారని నిర్వాహకులు తెలిపారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# జిల్లాలో 1,60,441 మంది రైతులకు అన్నదాత సుఖీభవ



- రైతుల తలసరి ఆదాయం పెంచాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం
- రైతులు ప్రకృతి వ్యవసాయం చేయాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్
- అన్నదాత సుఖీభవ, పియం కిషన్ పథకం ద్వారా సాగు చేసిన ప్రతి రైతుకు రూ. 20 వేలు
- గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వంలో రైతులకు మంచి
- రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నాం: ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

రాయల్ జర్నలిజం (భట్టిప్రోలు), మార్చి 13:
రైతుల తలసరి ఆదాయం పెంచడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ పేర్కొన్నారు. భట్టిప్రోలు మండలం రైతు సేవ కేంద్రం నందు జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద రైతులకు మూడో విడత ఆర్థిక సహాయం పంపిణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతుల తలసరి ఆదాయం పెంచడమే ప్రభుత్వము ముఖ్య ఉద్దేశమని తెలిపారు. వ్యవసాయ చేస్తున్న ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం రూ. 6 వేలు, రాష్ట్ర ప్రభుత్వము రూ. 14 వేలు రైతుల బ్యాంక్ ఖాతాలకు జమ చేస్తుందని తెలిపారు. స్వర్ణ సచివాలయంలో రైతులు బ్యాంక్ ఖాతాకు ఫోన్ నంబర్, ఆధార్ నెం బరకు లింక్ చేసుకోవాలని రైతులకు చూచించారు. రైతులు ఈ ప్రాంతంలో పామ్ ఆయిల్,ఉద్యాన పంటలు వేసుకోవాలని చూచించారు. రైతులు వరి పంట తర్వాత జొన్న వేస్తున్నారని దీనికి యూరియా ను ఎక్కువుగా వాడుతున్నారని తెలిపారు. రైతులు ప్రకృతి వ్యవసాయానికి అలవాటు చేసుకోవాలని చూచించారు. స్వర్ణ బాపట్ల అనే వైబ్ సైట్ లో మహిళ రైతులు సంఘంలో మన జిల్లా లో మండలాలలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిస్తున్న పంటల ను విజయగాధలు సమాచార శాఖ ద్వారా సోషియల్ మీడియా ద్వారా ప్రచురించడం జరుగుతుందన్నారు. రైతులకు అదనపు ఆదాయం వచ్చే విదంగా ప్రభుత్వం రైతులకు సహకారాలు అందిస్తుందని తెలిపారు. రాబోయే కాలంలో మహా నగరం అమరావతికి ఈ ప్రాంతం రైతులు పండించిన పంటలు పంపడం జరుగుతుందని తెలిపారు. రైతులు అందరూ సెల్ ఫోన్స్ వాడుతున్నారని అవగాహన పెంచుకోవాలన్నారు. రైతులందరు లక్షాదికారులు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము వచ్చి 20 నెలలు అవుతుందని తెలిపారు. ఎన్నికల కు ముందు సూపర్ సిక్స్ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు బ్యాంక్ ఖాతాలకు రూ.20 వేలు జమచేయడం జరిగిందని తెలిపారు. దేశానికి అన్నం పెట్టే తున్నా రైతున్న సుఖంగా ఉండాలన్నదే,రైతులకు ఖర్చులు తగ్గించి ఆదాయం పెంచాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ రాష్ట్రంలో వ్యవసాయం ముఖ్య మైనదని, ఇప్పుడే రాష్ట్రంలో పరిశ్రమల రంగం అభివృద్ధి చెందుతున్నదన్నారు. రైతుల తలసరి ఆదాయం పెంచాలన్నది కూటమి ప్రభుత్వం లక్ష్యంన్నారు. సాగు చేసిన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా ఇప్పటికే మూడు విడతల్లో రూ.14 వేల రూపాయలు అందజేయడం జరిగిందని,మిగిలిన రూ. 6 వేలు ను మూడో విడుదల చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఎరువుల వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు వెళ్లి ఆదాయాన్ని పెంచుకోవాలని రైతులకు సూచించారు. 90 శాతం రాయితీతో బిందు సేద్య పరికరాలను రైతులు అందించడం జరుగుతుందన్నారు.రాయితీ పై విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ యాంత్రికరణ పరికరాలను కూడా సకాలంలో రైతులకు అందజేస్తున్నామని తెలిపారు.రైతులు వ్యవసాయ పొలాల్లో సోలార్ ఏర్పాటు చేసుకుంటే రైతులకు ఖర్చు తగ్గుతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో కంటే ఎక్కువగానే రైతులకు యూరియాను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఏ రాష్ట్రంలో లేనటువంటి విధంగా వరి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతులు బ్యాంక్ ఖాతాలకు డబ్బులు జమ చేయడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం ఇరిగేషన్ గురించి పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే నీటి సంఘాలు ఏర్పాటు చేసి నీటి కాల్వలను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు భూ సారా పరీక్షలు చేయించుకొని ప్రకృతి వ్యవసాయం చేసుకొని తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందాలని రైతులకు చూచించారు.వరదలకు పంటలు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించడం జరిగిందని తెలిపారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లాకు సంబంధించి 1,60,441 మందికి సంబంధించి రూ.91.35 కోట్ల మెగా చెక్కును ఎమ్మెల్యేతో కలసి జిల్లా కలెక్టర్ రైతులకు అందజేశారు. రైతు సేవ కేంద్రం నందు ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలను, వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించారు. ముందుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ భట్టిప్రొలు మండల కేంద్రం నందు మొక్కజొన్న, జొన్న పంటను పరిశీలించి అక్కడ ఉన్న రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఏ పంటలు వేస్తారు ,వేసిన పంటలకు మద్దతు ధర వస్తుందని రైతులకు ఏమైనా సమస్యలు ఉన్నాయని రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జొన్నలు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని,కనీసం జొన్నకు మద్దతు ధర రూ.24 వందల ప్రకటిస్తే రైతులకు గిట్టుబాటు గా ఉంటుందని రైతులు కలెక్టర్ కు చూచించారు.లంక గ్రామాలలో వరదల ప్రభావంతో భూ సమస్యలు వస్తున్నాయని వాటిని పరిశీలించి పరిష్కరం చేయాలని రైతులు కలెక్టర్ గారికి చూచించారు. అన్న దాత సుఖీభవ పి యం కిషన్ పథకం ద్వారా మూడవ విడత పంపిణీ కార్యక్రమంలో భాగంగా మినుముల / పెసలు ప్రభుత్వం ద్వారా కొనిగొలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబుతో కలసి ప్రారంభించారు. జిల్లాలో 24 రైతు సేవ కేంద్రాల ద్వారా మినుములు / పెసలు కొనుగోలు చేయడం జరుగుతుందని. మినుములు క్వింటాల్ మద్దతు ధర రూ.8700, పెసలు మద్దతు ధర రూ.8768 రైతులకు ఇవ్వడం జరిగుతుందని, రైతులు అందరు ప్రభుత్వ ద్వారా రైతు సేవ కేంద్రాలలో అమ్ముకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ పి. గ్లోరియా, నియోజకవర్గం ప్రత్యేక అధికారి, జిల్లా పంచాయతీ అధికారి యల్. ప్రభాకర్ రావు, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయ నిర్మల, మార్క్ పేడ్ డియం కరుణశ్రీ, పశు సంవర్ధ శాఖ జెడి వేణుగోపాల్, గ్రామ సర్పంచ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చేర్పర్సన్, జడ్పీ టి సి, మండల తహశీల్దార్, ఎంపిడిఓ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమం కొరకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు




రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 13: నిర్మాణ రంగాల్లో పన్నులు పక్కాగా వసూలు చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ఠ తెలిపారు. పన్ను వసూళ్ల కమిటీ, ఈ శ్రమ, కార్మిక సంక్షేమ బోర్డు జిల్లా స్థాయి కమిటీల సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. నిర్మాణ రంగంలో కార్మికుల సంక్షేమ కొరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా సంయుక్త కలెక్టర్ అన్నారు. వారి కొరకు కార్మిక సంక్షేమ బోర్డు పనిచేస్తుందన్నారు. నిర్మాణ రంగాల్లో వసూలు చేసిన పన్ను మొత్తం సంక్షేమ బోర్డుకు చేరుతుందన్నారు. ఈ నేపథ్యంలో కచ్చితంగా పన్ను వసూలు జరగాలన్నారు. జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్మాణ రంగంలో రూ.37.68 కోట్లు పన్నుల రూపంలో వసూలు జరగాలన్నారు. ఇప్పటివరకు రూ.11.36 కోట్లు వసూలు అయ్యాయన్నారు. నిర్మాణా రంగంలో కార్మికుల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని వసూలు పక్కాగా చేయాలన్నారు. నిర్లక్ష్యం ఉండరాదని అధికారులకు సూచించారు. గడిచిన నెల రోజుల వ్యవధిలో రూ.10.16 కోట్లు పన్నులు వసూలు జరిగాయన్నారు. ఈ ప్రక్రియను వేగంగా చేపట్టాలన్నారు. కార్మిక సంక్షేమ బోర్డుకు వెళ్లిన నిధుల ద్వారా కార్మికుల సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతున్నట్లు వివరించారు. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమ కొరకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. ఈ శ్రమ పోర్టల్ లో ఇప్పటివరకు 1,96,360 మంది కార్మికులు తమ పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. ఈ ప్రక్రియ వేగంగా జరుగుతోందన్నారు. అర్హులైన వారందరికీ ఈ శ్రమ పోర్టల్ లో పేర్లు నమోదు చేయించాలన్నారు. అసంఘటితరంగా కార్మికులు, వీధి వ్యాపారాలు, రిక్షా కార్మికులు, తోపుడు బండ్ల వ్యాపారాలు, ఉపాధి హామీ కూలీలు, అంగన్వాడి కార్యకర్తలు, స్వయం ఉపాధి పొందుతున్న వారిని ఇందులో చేర్చాలన్నారు. కార్మికులకు సామాజిక భద్రత కల్పించడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. కార్మికుల సంక్షేమాన్ని పరిగణనలోకి తీసుకొని అధికారులు తమ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ సహాయ కమిషనర్ వెంకట శివప్రసాద్, డిపిఓ ప్రభాకర్ రావు, డి ఆర్ డి ఎ పీడీ బి.సింగయ్య, డ్వామా పిడి విజయలక్ష్మి, కమిటీలోని వివిధశాఖల జిల్లా అధికారులు, వీక్షణ సమావేశం ద్వారా ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు సాహిత్యంలో మొదటి మహిళా కవయిత్రి మొల్ల



రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 13: జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు, జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం కవయిత్రి మొల్లమ్మ జయంతి వేడుకలను పోలీస్ అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మొల్లమ్మ చిత్రపటానికి సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్.ఐ. షేక్.మౌలుద్దీన్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. డిఎస్పి జగదీష్ నాయక్ మాట్లాడుతూ, తెలుగు సాహితీ వనంలో సామాన్య కుమ్మరి కుటుంబంలో జన్మించి అసామాన్య కీర్తిని గడించిన ఆతుకూరి మొల్లమాంబ జయంతిని జరుపుకోవడం ఎంతో గర్వకారణమన్నారు. ఉమ్మడి కడప జిల్లాలోని గోపవరం గ్రామంలో కేసన శెట్టి దంపతులకు జన్మించిన మొల్లమ్మ ఎంతో స్వతంత్ర భావాలతో పెరిగారన్నారు. 16వ శతాబ్దంలో మహిళలకు విద్య, సాహిత్యం అంత సులభం కాని రోజుల్లోనే, తన కవితా శక్తితో శ్రీకృష్ణదేవరాయల వంటి మహారాజుల ఆస్థానంలోనే ప్రశంసలు పొందడం ఆమె పట్టుదలకు నిదర్శనమని కొనియాడారు. మొల్లమ్మ రాసిన 'మొల్ల రామాయణం' తెలుగు సాహిత్యంలో ఒక విప్లవమని అభివర్ణించారు. సామాన్యులకు సైతం అర్థమయ్యేలా అత్యంత సరళమైన పదాలతో, రమణీయమైన శైలిలో ఆమె రామాయణాన్ని రచించారన్నారు. వాడుక భాషకు దగ్గరగా ఉండే ఆమె రచనా శైలి అందరి మన్ననలు పొంది ఆదర్శంగా నిలిచిందన్నారు. ఒక చిన్న గ్రామంలో పుట్టి, పరిమిత వనరులతోనే ప్రపంచం మెచ్చే సాహిత్యాన్ని సృష్టించిన మొల్లమ్మ జీవితం నేటి యువతకు, ముఖ్యంగా మహిళలకు గొప్ప స్ఫూర్తిదాయకమన్నారు. లక్ష్యం పట్ల అంకితభావం, అకుంఠిత దీక్ష ఉంటే ఎలాంటి అడ్డంకులనైనా అధిగమించి విజయం సాధించవచ్చని ఆమె నిరూపించారని డిఎస్పి గుర్తు చేశారు. ఇంతటి మహోన్నత కవయిత్రి జయంతి సందర్భంగా ఆమెకు వినమ్ర పూర్వక నివాళులు అర్పించారు.

# కళ్యాణ మండప ఆధునీకరణకు రూ. లక్ష విరాళం



రాయల్ జర్నలిజం (చీరాల), మార్చి 13:
చీరాల ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకింగ్ సభ్యుడు గుగ్గిలం వెంకట సురేష్ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని ఎన్వీఎస్ అండ్ ఎస్జేఆర్ ఆర్యవైశ్య కళ్యాణ మండప ఆధునీకరణ పనులు నిమిత్తం ప్రెసిడెంట్ చేబ్రోలు బాబాజీరావుకి రూ. ఒక లక్ష వెయ్యి నూట పదహారు రూపాయలు విరాళం ప్రకటించి శ్రీమహదేవ వేద గోశాలకి రూ. 2,500, వేద పాఠశాలలోని విద్యార్థులకు ఒక బస్తా బియ్యం, శ్రీకృష్ణ గోశాలకి రూ. 1,500 నగదును శుక్రవారం గ్రౌండ్ నందు అందజేసి సభ్యులకు స్వీట్, హాట్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురుప్రసాద్, జి. సుధాకరరావు, నారాయణమూర్తి, గుంటూరు మాధవరావు, ఎం ఎస్, సుబ్బారావు, వీరాంజనేయులు, ప్రసాద్, రవి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాలలో కవయిత్రి ఆతుకూరి మొల్ల జయంతి



రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 13 స్త్రీకి స్వేచ్ఛా స్వతంత్ర భావాలు లేని కాలమైన మధ్య యుగంలోనే స్వతంత్ర భావాలను చాటి పురుష పండితులతో సమానంగా తన కవితా వైదుష్యాన్ని ప్రదర్శించిన ఆతుకూరి మొల్ల ఆదర్శనీయమైన మహిళని, మహిళల పురోగతికి ప్రతీక అని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా.పి. ప్రసూన రాణి అన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. నిర్వహించిన మొల్ల జయంతి సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ పాండిత్యంలో తనకు శాస్త్రీయ పరిజ్ఞానం లేదనీ, భగవద్దత్తమైన వర ప్రసాదం వలన మాత్రమే కవిత్వాన్ని సృష్టించగలుగుతున్నాని అత్యంత విధేయతతో ప్రకటించిన మొల్ల తెలుగు భాష సంస్కృతిని కాపాడిన ఉత్తమురాలన్నారు. 16 వ శతాబ్దంలో సంస్కృతాంధ్ర భాషలలో అనేక కావ్యాలు రచించి సుప్రసిద్ధురాలైన ఆమె ప్రతిష్టాత్మకమైన రామాయణ కావ్య రచన ద్వారా చిరస్మరణీయుల య్యారన్నారు. తాను సృష్టించిన పాత్రలను, దృశ్యాలను కళ్ళకు కట్టినట్లు చూపించడంలో ఆమెకు సాటిరాగలవారెవరూ లేరన్నారు. అక్షర రచనలో ఎటువంటి శబ్దాడంబరాలకు పోకుండా అతి తేలికైన పదాలతో అందరికీ అర్థమయ్యే రీతిలో రచన చేయడం మొల్ల సహజ గుణమన్నారు. అందుకే మొల్ల రామాయణంగా ఆమె కావ్యం అత్యంత ప్రజాదరణ పొందిందన్నారు. ఏ గురువు వద్ద విద్యనభ్యసించకుండా ఉత్తమ కవయిత్రిగా రాణించిన అరుదైన ఘనతను సొంతం చేసుకున్న మొల్ల జయంతిని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించడం హర్షణీయమన్నారు. తొలుత కవయిత్రి మొల్ల చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ఎం.రమాదేవి, డా.సి .సంధ్యారాణి, డా.జి విజయ్ కుమార్, డా. షేక్ అబ్దుల్ సలాం, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బాపట్ల ను బాల కార్మిక రహిత జిల్లాగా చేయాలి : డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్



రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 13
బాపట్లను బాల కార్మిక రహిత జిల్లాగా చేయాలని డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్ తెలిపారు. బాల కార్మిక నిర్మూలన వ్యవస్థ జిల్లా స్థాయి కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. బాల కార్మికులను నిర్మూలించడానికి ప్రభుత్వం నియమించిన జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు బాధ్యతతో పనిచేయాలని డిఆర్ఓ చెప్పారు. జిల్లాలో బాల కార్మికులు లేకుండా చేయాలన్నారు. 14 సంవత్సరాలలోపు పిల్లలందరూ ఖచ్చితంగా పాఠశాలల్లోనే ఉండాలన్నారు. ముఖ్యంగా పరిశ్రమలు, ఇటుక బట్టీలు, హోటల్స్, దాబాల వద్ద ముమ్మరంగా తనిఖీలు చేయాలన్నారు. పట్టణ ప్రాంతాలలోనూ దుకాణాలు, వాణిజ్య సముదాయాలలో మున్సిపల్ కమిషనర్లు తనిఖీలు చేపట్టాలన్నారు. గడిచిన రెండు నెలల్లో రెండు కేసులు నమోదు కావడంతో బాలలను పాఠశాలల్లో చేర్పించాలన్నారు. అధికారులు సమర్థంగా పనిచేస్తే మంచి ఫలితాలు లభిస్తాయని వివరించారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ సహాయ కమిషనర్ వెంకట శివప్రసాద్, డిపిఓ ప్రభాకర్ రావు, డి ఆర్ డి ఎ పీడీ బి.సింగయ్య, డ్వామా పిడి విజయలక్ష్మి, కమిటీలోని వివిధశాఖల జిల్లా అధికారులు, వీక్షణ సమావేశం ద్వారా ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# బతికున్న చేప గొంతులో ఇరుక్కుని ఊపిరాడలేదు.. డాక్టర్లు అతి కష్టం మీద, హమ్మయ్యా సేఫ్!

అమరావతి :ప్రకాశం జిల్లా ఒంగోలులో మత్స్యకారుడికి వింత పరిస్థితి ఎదురైంది.. ఏకంగా ప్రాణాల మీదకు తెచ్చింది. చేపలు పట్టుకున్న తర్వాత వాటిని వేరు చేస్తున్న సమయంలో బతికున్న చేప ఆయన నోట్లోకి వెళ్లింది.. ఆ తర్వాత గొంతులో ఇరుక్కుంది. ఊపిరాడక ఇబ్బందిపడటంతో వెంటనే అతడ్ని ఆస్పత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు గంటపాటూ శ్రమించి గొంతలో ఇరుక్కున్న చేపను బయటకు తీయడంతో ప్రాణాలతో బయటపడ్డాడు.బతికున్న ఓ చేప మత్స్యకారుడు గొంతులో ఇరుక్కుపోయింది.. దెబ్బకు ఊపిరాడక విలవిల్లాడాడు. డాక్టర్లు సకాలంలో స్పందించి సర్జరీ ద్వారా చేపను తొలగించడంతో ప్రమాదం తప్పింది. ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన సుబ్రహ్మణ్యం చేపల వేటకు వెళ్లారు. ఆయన వలకు కొన్ని చేపలు చిక్కగా.. వాటిని వేరు చేసే క్రమంలో వలను నోటితో పట్టుకున్నారు. ఆ సమయంలో వలలోని ఓ చేప ఎగిరి ఆయన నోట్లోకి వెళ్లింది.. దానిని తీసేలోపు గొంతులోకి వెళ్లింది.. చేప అలా ఇరుక్కోవడంతో బాధితుడు ఊపిరాడక ఇబ్బందిపడ్డాడు.సుబ్రహ్మణ్యం గొంతులో చేప ఇరుక్కోవడంతో.. వెంటనే తోటి మత్స్యకారులు ఆయన్ను ఒంగోలులోని జీజీహెచ్‌కు తరలించారు. అక్కడ పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు చేప గొంతలోనే ఉందని గుర్తించారు. ఒంగోలు జీజీహెచ్ ఈఎన్‌టీ విభాగం హెచ్‌వోడీ డాక్టర్ ప్రభాకర్, మిగిలిన డాక్టర్లు కలిసి ట్రాకియాక్టమి పద్ధతిలో.. గంటకుపైగా సమయంలో సర్జరీ చేసి గొంతులో ఇరుక్కున్న చేపను బయటకు తీశారు. డాక్టర్లు సర్జరీ చేసి సకాలంలో గొంతులో నుంచి చేపను బయటకు తీయడంతో సుబ్రహ్మణ్యం, అతడి కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే సుబ్రహ్మణ్యానికి ఎలాంటి ఇబ్బంది లేదని.. ఆయన ఆరోగ్యంగా ఉన్నారని డాక్టర్లు తెలిపారు. చాలా క్లిష్టమైన ఈ సర్జరీని విజయవంతం చేసినందుకు డాక్టర్లు, సిబ్బందిని ఒంగోలు జీజీహెచ్ సూపరింటెండెంట్ మాణిక్యరావు అభినందించారు.సాధారణంగా చేపల కూర తినే సమయంలో చాలామంది గొంతులో ముల్లు ఇరుక్కుని ఇబ్బందిపడుతుంటారు. కొందరైతే చేప ముక్కలు ఇరుక్కుని ఇబ్బందిపడిన సందర్భాలు కూడా ఉన్నాయి. కానీ ఇక్కడ మాత్రం బతికున్న చేప సుబ్రహ్మణ్యం గొంతులో ఇరుక్కోవడంతో ఊపిరాడక ఇబ్బందిపడ్డారు. అయితే డాక్టర్లు సకాలంలో స్పందించి సర్జరీ చేయడంతో సుబ్రహ్మణ్యం సేఫ్‌గా ఉన్నారు. అంతేకాదు చేపల కూర తినే సమయంలో కూడా జాగ్రత్తగా ఉండాలని డాక్టర్లు కూడా సూచిస్తున్నారు. పొరపాటున ముల్లు గొంతులో ఇరుక్కుపోతే ఇబ్బందులు ఎదురవుతాయంటున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లల విషయంలో జాగ్రత్తలు అవసరం అంటున్నారు. వారికి చేపలు వండి తినిపించే సమయంలో జాగ్రత్తగా ఉండాలి అంటున్నారు.



# ఏపీలో కాలేజీ విద్యార్థులకు తీపికబురు.. డబ్బులు విడుదల చేశారు



అమరావతి : ఏపీ ప్రభుత్వం మొత్తానికి కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులకు లైన్ క్లియర్ చేసింది. ఈ మేరకు ప్రభుత్వం ప్రక్రియ ప్రారంభించింది. తాజాగా రూ.300 కోట్లు విడుదల చేయగా.. ఉగాదికి మరో రూ.900 కోట్లు విడుదల చేయనున్నారు. కాలేజీ యాజమాన్యాలు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఫిర్యాదు చేడయంతో లైన్ క్లియర్ చేశారు. వాస్తవానికి గత నెలలోనే ఫీజుల విడుదలకు ఉత్తర్వులు వచ్చిన సంగతి తెలిసిందే.ఆంధ్రప్రదేశ్‌లో కాలేజీ విద్యార్థులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదలకు లైన్ క్లియర్ అయ్యింది. ఈ ఫీజులకు సంబంధించి వడ్డీ మినహాయింపు అంశంతో నెల రోజులు ఆలస్యం కాగా.. కాలేజీ యజమాన్యాల ఫిర్యాదు చేయడం, ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించడంతో కోతలు లేకుండానే ఫీజుల విడుదలకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభమైంది. గత నెల 10న ఏపీ ప్రభుత్వం 2024-25కి సంబంధించిన రూ.1200 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు బీఆర్వోలు విడుదల చేసింది.బీఆర్వోలు రిలీజ్ చేయడంతో.. వెంటనే ఈ ఫీజులు తమ బ్యాంక్ అకౌంట్‌లలో జమ చేస్తారని కాలేజీల యాజమాన్యాలు భావించాయి. అయితే ఉన్నత విద్యాశాఖ అధికారులు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులకు సంబంధించి చిన్న ట్విస్ట్ ఇచ్చారు. నిధులు లేకపోయినా సరే ప్రభుత్వం రుణాలు తీసుకొచ్చి బకాయిలు విడుదల చేస్తోందని.. కాలేజీ యాజమాన్యాలు ఆ రుణంపై 7.5శాతం వడ్డీని కాలేజీలు భరించాలని ప్రతిపాదించారు. అయితే కాలేజీల యాజమాన్యాలు ఈ అంశంపై అధికారులతో చర్చలు జరిపారు. కాలేజీలు ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రుణం తీసుకున్నట్లుగా అగ్రిమెంట్ రాయాలని ప్రతిపాదనలు వచ్చాయి. కానీ కాలేజీల యాజమాన్యాలు దీనిపై వ్యతిరేకత వ్యక్తం చేశాయి.ప్రభుత్వం నుంచి తమకు బకాయిలు రావాలని.. అలాంటిది తాము రుణం తీసుకున్నట్లు చూపడం ఏంటనే ప్రశ్న తెరపైకి వచ్చింది. ఏడాదిలో సాంఘిక సంక్షేమశాఖ ఆ రుణాన్ని చెల్లిస్తుందని.. ఆ భారం కాలేజీలపై పడదని యాజమాన్యాలకు చెప్పారు. అయినా సరే ఈ ప్రతిపాదనకు కాలేజీలు ఒప్పుకోలేదు. ఇటు వడ్డీ భరించాలన్న ప్రతిపాదనకు నో చెప్పారు. ఇలా చేస్తే 1,200 కోట్లపై రూ.90 కోట్లు కాలేజీలకు దక్కవు. అయితే ఈ అంశంపై క్లారిటీ రాలేదు.. ఈ క్రమంలో కాలేజీల యాజమాన్యాలు మెయిల్స్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.కాలేజీలకు రావాల్సిన బకాయిలను తీసుకోవాలంటే వడ్డీ కట్టాలంటున్నారని, ఇదే న్యాయమని చంద్రబాబుకు ఫిర్యాదు చేశారట. వెంటనే స్పందించిన సీఎం వడ్డీ ప్రతిపాదన విషయంలో అధికారుల తీరును తుప్పుబట్టినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ఫీజుల విడుదలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. మొదటి దశగా బీసీ-డి కేటగిరీ విద్యార్థులకు సుమారు రూ.300 కోట్ల ఫీజులు విడుదల చేసింది. మిగిలిన రూ.900 కోట్లు ఉగాదిలోగా విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ సమస్య పరిష్కారం కావడంతో కాలేజీ యాజమాన్యాలు ఊపిరి పీల్చుకున్నాయి.. ప్రభుత్వ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశాయి. అయితే త్వరలోనే ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు కాలేజీల యాజమాన్యాల అకౌంట్‌లలో జమ చేయనున్నారు.

# ప్రత్యేక జుమా నమాజ్



రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 13:
ముస్లిముల పవిత్ర మాసమైన రంజాన్ నెల చివరి శుక్రవారం సందర్భంగా మండలంలోని దేశాయిపేట పంచాయతీ ఆజాద్ నగర్‌లో మున్వర్ మసీదులో ప్రత్యేక అల్విదా జుమా నమాజ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ప్రత్యేక నమాజు, బయాన్, సలాం కార్యక్రమాలు నిర్వహించబడినవి. ఈ శుక్రవారాన్ని రంజాన్ నెలకు వీడ్కోలు చెప్పే అల్విదా జుమా భావిస్తారని మత పెద్ద సుబానీ అల్ మష్హూర్ వివరించారు. ఈ ప్రార్థనల్లో స్థానిక ముస్లిములు పాల్గొన్నారు.

# ఏపీ పదో తరగతి విద్యార్థులకు ఊరట.. 'నిమిషం' టెన్షన్ లేదు, కాకపోతే కండిషన్స్ అప్లై


అమరావతి : ఏపీలో ఈ నెల 16 నుంచి పదోతరగతి పరీక్షలు ప్రారంభంకానున్నాయి. పరీక్షలకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈసారి హాల్‌టికెట్లపై ఎగ్జామ్ సెంటర్ ఎక్కడో తెలుసుకునేందుకు క్యూఆర్ కోడ్ ముద్రించారు. అంతేకాదు పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్‌ను హాల్‌టికెట్లపై ముద్రించారు అధికారులు. అంతేకాదు ఒక నిమిషం నిబంధనకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి పరీక్షలు ఈ నెల 16 నుంచి ప్రారంభంకానున్నాయి. మొత్తం 6,40,916మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. మొత్తం 3,415 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ ఏడాది టెన్త్ విద్యార్థుల కోసం కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విద్యార్థులు ఎగ్జామ్ సెంటర్లకు వెళ్లేందుకు ఇబ్బందిపడకుండా.. హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్ ముద్రించారు. మొబైల్‌తో స్కాన్ చేసి పరీక్ష కేంద్రం ఎక్కడుందో ఈజీగా తెలుసుకోవచ్చు. ముఖ్యంగా పట్టణాలు, నగరాల్లో విద్యార్థులకు ఎగ్జామ్ సెంటర్ల విషయంలో ఇబ్బందులు ఉన్నాయి. ఈ విషయాన్ని గమనించి క్యూఆర్ కోడ్ తీసుకొచ్చారు.అంతేకాదు పదో తరగతి హాల్‌టికెట్‌పై పరీక్షలకు



సంబంధించిన వివరాలు కూడా ముద్రించారు. అలాగే రెండు పరీక్షల మధ్య సెలవులు వచ్చేలా టైం టేబుల్ ఉంది. అంతేకాదు టెన్త్ విద్యార్థులు హాల్‌టికెట్ చూపించి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఆర్టీసీ బస్సుల్లో ఎగ్జామ్ సెంటర్‌కు వెళ్లడానికి ఉపయోగంగా ఉంటుంది. అంతేకాదు ఏపీ ప్రభుత్వం నిమిషం నిబంధనను కూడా పక్కన పెట్టింది. ప్రతి రోజూ పరీక్ష ఉదయం 9.30గంటలకు ప్రారంభం అవుతంది.. మధ్యాహ్నం 12.45 వరకు కొనసాగుతుంది. అయితే ఎగ్జామ్ సెంటర్‌లలోకి విద్యార్థులను ఉదయం 8.30 గంటల నుంచే పరీక్షా కేంద్రం ఉన్న ప్రాంగణంలోకి అనుమతిస్తారని అధికారులు తెలిపారు. అయితే ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే పరీక్ష ప్రారంభమైన అరగంట తర్వాత కూడా అనుమతిస్తామన్నారు.ఏప్రిల్ 4వ తేదీ నుంచి పదోతరగతి పరీక్షలకు సంబంధించిన విద్యార్థుల జవాబుపత్రాల మూల్యాంకనం ప్రారంభం అవుతుంది. ఏప్రిల్ 13 వరకు మూల్యాంకన కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వాల్యూషన్ ఉంటుంది. ఇంటర్ వాల్యూషన్ కోసం 26 జిల్లా కేంద్రాల్లో స్పెషల్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నారు అధికారులు. ఈ సెంటర్లకు క్యాంపు అధికారులుగా ఆయా జిల్లాలకు చెందిన విద్యాధికారులు ఉంటారు. ఒక్కో అసిస్టెంట్ ఎగ్జామినర్‌కు రోజుకు 40 చొప్పున జవాబుపత్రాలు మాత్రమే ఇస్తారు. అంతేకాదు మూల్యాంకనం తర్వాత మార్కుల లెక్కింపులో తప్పులకు ఆస్కారం లేకుండా ట్యాబ్‌ల్లో నమోదు చేసే విధానం తీసుకొస్తున్నారు అధికారులు.

# ఏపీలో వ్యాపారులకు గుడ్‌న్యూస్.. 24 గంటలూ షాపులు ఓపెన్ చేయొచ్చు, వివరాలివే

అమరావతి : ఏపీలో 4 లక్షలు, అంతకంటే ఎక్కువ జనాభా ఉన్న ప్రాంతాల్లో షాపులు, కమర్షియల్ సంస్థలు 24 గంటలు ఏడాది పాటూ ఓపెన్ చేసుకునేందుకు ప్రభుత్వం అనుమతించింది. ఈ మేరకు కార్మికశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అంతేకాదు రాష్ట్రంలోని షాపులు, కమర్షియల్ సంస్థలకు శాశ్వత రిజిస్ట్రేషన్ ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కార్మికశాఖ ఉత్తర్వులకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఏపీలో వ్యాపారులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. రాష్ట్రంలో 4 లక్షలు, అంతకంటే ఎక్కువ జనాభా ఉన్న ప్రాంతాల్లో షాపులు, కమర్షియల్ సంస్థలు ఏడాది పొడవునా.. 24 గంటలూ నిర్వహించుకునేందుకు అనుమతించారు. కార్మికశాఖ సులభతర వాణిజ్యంలో భాగంగా ఈ ఉత్తర్వులు జారీ చేసింది. షాపులు, కమర్షియల్ సంస్థల చట్టం-1988లో పలు నిబంధనల నుంచి మినహాయింపు ఇచ్చారు. అయితే షాపుల్లో పనిచేసే ఉద్యోగుల విధులకు సంబంధించి కొన్ని నిబంధనల్ని అమలు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.షాపులు, కమర్షియల్ సంస్థల్లో ప్రతి ఉద్యోగితో వారానికి గరిష్ఠంగా 48 గంటలు మాత్రమే పని చేయించాలి. ఒకవేళ ఆ 48 గంటల సమయం మించితే ఓవర్ టైం కింద జీతం చెల్లించాలని కార్మికశాఖ ఆదేశించింది. ప్రతి ఉద్యోగికి వారానికి ఒక వీకెండ్ సెలవు ఇవ్వాలని కూడా ఆదేశించింది. ఒకవేళ ప్రభుత్వం ప్రకటించిన సెలవుల్లో ఉద్యోగులతో పని చేయించాల్సి వస్తే ప్రత్యామ్నాయ సెలవు మంజూరు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో షాపులు, కమర్షియల్ సంస్థలకు లైఫ్ టైమ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొందడానికి అనుమతించింది కార్మిక శాఖ. 20 మంది అంతకంటే ఎక్కువ కార్మికులు, సిబ్బంది పని చేస్తున్న షాపులు, సంస్థలకు మాత్రమే అనుతిస్తారు.తిరుపతి దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థలో నామినీ డైరెక్టర్‌గా ఆర్ఈసీ (గ్రామీణ విద్యుదీకరణ సంస్థ లిమిటెడ్) తరఫున ఎన్.వెంకటేశన్‌ను నియమించారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో హర్ష్ భవేజాను నియమించగా.. వారికి బదులుగా మార్పులు చేసేందుకు అనుమతించారు. ఏపీ ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ రంజిత్ బాషానుతెలుగు, సంస్కృత అకాడమీ ఇన్‌ఛార్జి డైరెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు డైరెక్టర్‌గా ఉన్న కళాశాల విద్య డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తాను ఏపీ ప్రభుత్వం రిలీవ్ చేసింది. ఏపీ ప్రభఉత్వం నాణ్యమైన పశుగ్రాస విత్తనోత్పత్తి కోసం రూ.99లక్షలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. జాతీయ లైవ్ స్టాక్ మిషన్‌లో భాగంగా మంజూరు చేసే ఈ మొత్తాన్ని ఇతర పథకాలకు మళ్లించకూడదు.



# రూ.50 విలువైన సిమ్ రూ.1500 కోనుగోలు చేసి.. ఒకసారి వాడిన నంబర్ మరోసారి వాడడు, మనోడి తెలివికి

అమరావతి : ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పోలీసులు ఇటీవల అజిత్‌కుమార్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అతడు ఓఎల్ఎక్స్, గ్రానైట్ వ్యాపారం పేరుతో మోసాలకు పాల్పడ్డాడు. అతడిపై ఏకంగా 32 కేసులు ఉన్నాయి. అయితే నిందితుడు అజిత్ కుమార్ మోసాలకు పాల్పడేందుకు సిమ్‌లను భారీగా కొనుగోలు చేశారు. ఒక్కో సిమ్‌ను ఏకంగా రూ.1500 పెట్టి మరీ కొనుగోలు చేసినట్లు తేలింది.ఏపీలో సంచలనం రేపిన ఓఎల్ఎక్స్ మోసాల కేసులో కీలక విషయాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ఈ కేసులో అరెస్టైన నిందితుడు ఏలూరు జిల్లాకు చెందిన అజిత్‌కుమార్ రూ.50 విలువ చేసే ఒక్కో సిమ్‌ను ఏకంగా రూ.1500 కొనుగోలు చేసి నేరాలకు పాల్పడేవాడు. ఏకంగా నాలుగు రాష్ట్రాల్లో ఓఎల్ఎక్స్, గ్రానైట్ వ్యాపారం పేరుతో మోసాలకు పాల్పడ్డాడు. భారీగా సిమ్‌లను కొనుగోలు చేసిన అజిత్ కుమార్.. ఒక్కో సిమ్‌ను ఒక్కో నేరానికి ఉపయోగించేవాడు.. ఆ తర్వాత పక్కన పడేస్తాడు. ఒకసారి సిమ్‌ను వాడాడంటే.. మరోసారి ఆ సిమ్ ఉపయోగించేవాడు కాదు.అజిత్ కుమార్‌పై ఆంధ్ర, తెలంగాణతో పాటుగా తమిళనాడు, కర్ణాటకలో మోసాలకు పాల్పడ్డాడు. అతడిపై ఏకంగా 32 కేసులు ఉన్నాయి.. మోసం చేసిన ప్రతిసారి కొత్త సిమ్ ఉపయోగించేవాడు. అజిత్‌కుమార్ క్యాబ్‌లో ప్రయాణిస్తూ.. డ్రైవర్‌తో మాటలు కలిపేవాడు. డబ్బులు ఇస్తానని ఆశపెట్టి సిమ్, బ్యాంకు అకౌంట్ తీసుకునేవాడు. హర్యానాకు చెందిన ఓ వ్యక్తి నుంచి కూడా కొనుగోలు చేశాడు. అజిత్‌కుమార్ ఒక్కో విడతలో 30 నుంచి 40 చొప్పున సిమ్‌లు తీసుకునేవాడు. రూ.50 విలువైన సిమ్‌ను.. రూ.1,500 ఇచ్చి మరీ కొనుగోలు చేసేవాడు.. ఇలా మోసాలకు పాల్పడ్డాడు.అజిత్‌కుమార్‌పై ఒక్క ఓఎల్ఎక్స్‌కు సంబంధించి 12 కేసులు నమోదయ్యాయి. మిగిలినవి గ్రానైట్ వ్యాపారం పేరుతో చేసిన మోసాలకు సంబంధించినవి. అజిత్‌కుమార్ ప్రకాశం జిల్లా ఒంగోలులో శ్రీసాయి గ్రానైట్స్ అండ్ ఎక్స్‌పోర్ట్స్ పేరుతో వ్యాపారం ప్రారంభిచానని చెప్పాడు. గ్రానైట్ వ్యాపారం చేస్తున్నట్లు చెప్పి సరుకు తీసుకునేవాడు.. కానీ ఆ తర్వాత డబ్బులు చెల్లించకుండా ఎగ్గొట్టేవాడు. కొంతమంది దగ్గర గ్రానైట్ పంపిస్తానని చెప్పి అడ్వాన్సులు తీసుకుని మోసం చేసేవాడు. అక్కడ చాలామందిని మోసం చేసి తిరిగి ఏలూరు జిల్లాలోని సొంత ఊరికి వెళ్లాడు. అతడిపై ప్రకాశం జిల్లాలో కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాత ఓఎల్ఎక్స్ మోసాలకు పాల్పడ్డాడు. ఇలా మోసాలు చేసి సంపాదించిన డబ్బులతో లగ్జరీ లైఫ్ గడిపేవాడు. ఈ డబ్బుల్ని ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్, క్యాసినోలకు ఖర్చు చేశాడు.అజిత్‌కుమార్ కార్ల డీలర్‌గా నటిస్తూ ౙాశ ప్లాట్‌ఫారమ్‌లో కార్ల కొనుగోలు--అమ్మకాల పేరుతో మోసం చేశాడు. అతడ్ని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడు మ్యూల్ బ్యాంక్ ఖాతాల ద్వారా డబ్బు తీసుకుని బంగారం కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాల్లో నగదుగా మార్చుకునేవాడు. పోలీసులు నిందితుడి దగ్గర నుంచి సుమారు రూ.50 లక్షల విలువైన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. ప్రజలు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లలో కొనుగోలు/అమ్మకాలు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులతో డబ్బు లావాదేవీలు చేయకూడదని పోలీసులు సూచించారు.



రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# చిన్న తిరుమలను తాకిన గ్యాస్ కొరత.. అన్నదానం కోసం దేవస్థానం కీలక నిర్ణయం



అమరావతి : గ్యాస్ కొరత ఇప్పుడు దేశం మొత్తాన్ని వేధిస్తోంది. ఇప్పుడు ఈ గ్యాస్ కొరత ప్రభావం ద్వారకా తిరుమలను తాకింది. నిత్యం చిన్న వెంకన్న ఆలయంలో అన్నదానం, ప్రసాదాల తయారీకి గ్యాస్‌ను వినియోగిస్తుండగా.. ఇప్పుడు సిలిండర్ల కొరతతో దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి అన్నదానం, ప్రసాదాల తయారీకి గ్యాస్‌కు ప్రత్యామ్నాయాలుగా కట్టెలతో స్టీమ్‌ను ఉత్పత్తి చేసి దాని నుంచి వంటలు చేయనున్నారు.ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంతో ప్రపంచ దేశాలు తీవ్ర అల్లకల్లోలంగా మారిపోతున్నాయి. హర్మూజ్ జలసంధి నుంచి చమురు రవాణాను ఇరాన్ అడ్డుకోవడంతో.. ప్రపంచ వ్యాప్తంగా గ్యాస్ కొరత ఏర్పడింది. ఈ ప్రభావం ఇప్పుడు భారత్‌పైనా పడింది. దీంతో దేశంలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత ఏర్పడింది. డొమెస్టిక్ సిలిండర్ల బుకింగ్‌లు, అందుబాటు కూడా నిలిచిపోవడంతో తీవ్ర ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా నిలిచిపోవడంతో.. దేశంలోని చాలా నగరాల్లో హోటళ్లు, రెస్టారెంట్లు మూత పడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు ఈ గ్యాస్ సిలిండర్ల కొరత దేవాలయాలను కూడా తాకుతోంది. ఇలాంటి పరిస్థితుల్లోనే ద్వారకా తిరుమల దేవస్థానం వినూత్న నిర్ణయానికి శ్రీకారం చుట్టింది.ఏలూరు జిల్లాలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల చిన్న వెంకన్న ఆలయానికి నిత్యం వేలాది మంది భక్తులు దర్శనానికి వస్తుంటారు. వారికి ప్రసాదాలు, అన్నదానం చేస్తూ ఉంటారు. ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ల కొరత ఎఫెక్ట్ అక్కడా పడింది. దీంతో గ్యాస్ కొరతను అధిగమించేందుకు ప్రత్యామ్నాయంగా కట్టెలను సమకూర్చుకోవాలని దేవస్థానం నిర్ణయించింది. నిత్యం ద్వారకా తిరుమల అన్నదానం, ప్రసాదాల తయారీ సహా ఇతర అవసరాల కోసం 25 డొమెస్టిక్ సిలిండర్లు, 15 కమర్షియల్ సిలిండర్లు కలిపి మొత్తం సుమారు 40 గ్యాస్ సిలిండర్లను వినియోగిస్తున్నారు.ఇప్పటివరకు గ్యాస్ సిలిండర్ల నిల్వలు ఉన్నాయని చెప్పిన ద్వారకా తిరుమల దేవస్థానం ఆలయ ఈవో ఎర్రంశెట్టి భద్రాజీ.. గురువారం రావలసిన గ్యాస్ సిలిండర్లు ఇంకా రాలేదని వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే ఇప్పటివరకు గ్యాస్ సిలిండర్ల నుంచి స్టీమ్ ద్వారా అన్నదానానికి వినియోగిస్తున్నామని చెప్పారు. అయితే గ్యాస్ కొరత కారణంతో ఇప్పుడు కట్టెల నుంచి స్టీమ్ ద్వారా అన్నదానానికి వినియోగించేలా ఏర్పాట్లు చేసినట్లు స్పష్టం చేశారు. ఇప్పటికే ద్వారకా తిరుమల దేవస్థానానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఏలూరు జిల్లా కలెక్టర్ ద్వారా సంబంధిత గ్యాస్ ఏజెన్సీలకు కోరినట్లు ఆలయ అధికారులు వివరించారు.రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన ద్వారకా తిరుమల చిన్న వెంకన్న ఆలయానికి ప్రతీరోజు రాష్ట్రం నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి కూడా వేలాది మంది భక్తులు వస్తారు. దర్శనం తర్వాత వకుళ్ళ మాత అన్నప్రసాద భవనంలో రోజుకి సుమారు 15 వేల మంది భక్తులకు అన్న ప్రసాదం అందిస్తారు. అదే సమయంలో స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు.. లడ్డు, పులిహోర, వడ, చెక్కర పొంగలి వంటి ప్రసాదాలను విక్రయిస్తారు.

# చదివేది ఇంటర్ ఫస్ట్ ఇయర్.. చేసింది సమాజం తలదించుకునే పని.. ఇద్దరు డాక్టర్లు, ఓ నర్సుకు రిమాండ్




హైదరాబాద్: ఇంటర్మీడియట్ అనేది జీవితంలో ఓ కీలకమైన టర్నింగ్ పాయింట్. ఇంటర్ బాగా చదివి, ఎంట్రన్స్ టెస్టుల్లో మంచి ర్యాంక్ సాధిస్తే.. ఆ తర్వాత మంచి కాలేజీలో సీటు తెచ్చుకొని జీవితంలో స్థిరపడొచ్చు. ఒకవేళ ఇంటర్లో దారి తప్పితే మాత్రం జీవితంపై తీవ్ర ప్రభావపడుతుంది. చిన్నా చితకా తప్పులు చేస్తే దిద్దుకొని మళ్లీ దారిలో పడొచ్చు. కానీ తీవ్రమైన తప్పులు చేస్తే మాత్రం జీవితాంతం దానికి తగ్గ మూల్యాన్ని చెల్లించాల్సి వస్తుంది.ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులు నిత్యం పుస్తకాలతో కుస్తీ పడుతుంటారు. ఇంటర్లో మంచి మార్కులు తెచ్చుకోవడంతోపాటు.. ఎంసెట్, నీట్ లాంటి ఎంట్రన్స్ పరీక్షల్లో మంచి ర్యాంక్ సాధించడమే లక్ష్యంగా శ్రమిస్తుంటారు. ఎంత చదివినా సరే.. సిలబస్ అయిపోక కొందరు గాబరా పడుతుంటారు. ఇంటర్లో బాగా చదివితే లైఫ్ టర్న్ అవుతుంది. అదే తప్పుదోవ పడితే మాత్రం జీవితం ఛిన్నాభిన్నం అవుతుందని పెద్దలు చెబుతుంటారు. నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన ఓ ఇంటర్ స్టూడెంట్ మాత్రం తన జీవితాన్ని మాత్రమే పాడు చేసుకోకుండా.. ఇతరుల జీవితాలను సైతం చీకట్లోకి నెట్టే నీచానికి ఒడిగట్టాడు.వివరాల్లోకి వెళ్తే.. కొల్లాపూర్ మండలానికి చెందిన ఓ అబ్బాయి నాగర్ కర్నూల్‌లోని ఓ జూనియర్ కాలేజీలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నాడు. తనతోపాటు చదువుతున్న ముగ్గురు అమ్మాయిలను ప్రేమ పేరిట లోబర్చుకున్న ఆ అబ్బాయి వారిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అంతటితో ఆగకుండా వారితో చనువుగా మెలుగుతున్న సమయంలో మొబైల్ ఫోన్లో వీడియోలు తీశాడు.డబ్బులు ఇవ్వకపోతే ఈ వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేస్తానని.. మీ ఇంట్లో వాళ్లకు పంపిస్తానని బెదిరించడం మొదలుపెట్టాడు. అతడి వేధింపులు భరించలేక ఓ అమ్మాయి జరిగిన దారుణాన్ని తల్లిదండ్రులకు చెప్పుకొని భోరుమంది. దీంతో బాలిక తరఫు వారంతా కలిసి ఆ పిల్లాడిని పట్టుకొని నాలుగు తగిలించి, అతడి నుంచి ఫోన్ లాగేసుకున్నారు. అనంతరం అతణ్ని పోలీసులకు అప్పగించారు.ఈ క్రమంలోనే.. ఆ కుర్రాడి చేతిలో అత్యాచారానికి గురైన ఒక విద్యార్థిని గర్భం దాల్చిన విషయం బయటకొచ్చింది. ఆ బాలికను తను కొల్లాపూర్‌లోని ఓ ప్రయివేట్ హాస్పిటల్‌కు తీసుకెళ్లి అబార్షన్ చేయించినట్లు ఒప్పుకున్నాడు. దీంతో ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న పోలీసులు ఆ హాస్పిటల్‌కు వెళ్లి రికార్డులు పరిశీలించి స్కానింగ్ సెంటర్‌ను సీజ్ చేశారు. అనంతరం హాస్పిటల్‌కు చెందిన ఇద్దరు డాక్టర్లు, ఒక నర్సును అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపర్చారు. దీంతో న్యాయస్థానం వారికి 14 రోజుల రిమాండ్ విధించింది. మరోవైపు విద్యార్థినులపై అత్యాచారం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇంటర్ స్టూడెంట్ మైనర్ కావడంతో, అతణ్ని జువైనల్ హోమ్‌కు తరలించారు.ఆ పిల్లాడు మైనర్ కావడంతో జువైనల్ జస్టిస్ బోర్డు ముందు అతణ్ని ప్రవేశపెడతారు. అత్యాచారం ఆరోపణలు రుజువైతై క్రూర నేరంగా పరిగణించిన పక్షంలో అతడికి కఠిన శిక్ష విధించే అవకాశం ఉంది. మైనర్ అమ్మాయి గర్భం దాల్చితే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వకుండా, డబ్బులకు ఆశపడి గుట్టుచప్పుడు కాకుండా, తల్లిదండ్రుల అనుమతి లేకుండా అబార్షన్ చేసినందుకు డాక్టర్లు, నర్సు కూడా జైలుశిక్షను అనుభవించాల్సిన పరిస్థితి.

# తిరుమల శ్రీవారి భక్తుల కోసం టీటీడీ పంచగవ్య ఉత్పత్తులు.. మొత్తం 15 రకాలు, వివరాలివే



అమరావతి :టీటీడీ తిరుమల శ్రీవారి భక్తుల కోసం పంచగవ్య ఉత్పత్తులు అందుబాటులో ఉంచింది. అలిపిరి సమీపంలోని నమామి గోవింద పంచగవ్య తయారీ కేంద్రంలో మొత్తం 15 రకాల ఉత్పత్తుల్ని తయారు చేస్తున్నారు. ఈ కేంద్రాన్ని టీటీడీ జేఈవో శరత్ పరిశీలించి కొన్ని కీలక సూచనలు చేశారు. టీటీడీ సమాచార కేంద్రాల ద్వారా అందించేందుకు నిర్ణయం. 15 ఉత్పత్తులకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.టీటీడీ పంచగవ్య ఉత్పత్తుల గురించి తెలుసా.. టీటీడీ ఆధ్వర్యంలో దేశీయ ఆవుల మూత్రం, పేడ, పాలు, నెయ్యి, పెరుగుతో సహా దాదాపు 15 రకాల పంచగవ్య ఉత్పత్తులను తయారు చేస్తున్నారు. ఈ ఉత్పత్తుల్ని సహజమైన విధానంలో, భక్తులకు ఉపయోగకరంగా ఉండేలా మరింత నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేయడానికి చర్యలు చేపట్టారు. అలిపిరి సమీపంలోని నమామి గోవింద పంచగవ్య ఉత్పత్తుల తయారీ కేంద్రాన్ని టీటీడీ జేఈవో (వైద్యం, విద్య) డాక్టర్ ఏ శరత్ పరిశీలించారు. ఈ సందర్భంగా పంచగవ్య ఉత్పత్తుల తయారీ యూనిట్‌ను పరిశీలించి కొన్ని సూచనలు చేశారు.టీటీడీ పంచగవ్య ఉత్పత్తులను మరింతగా పెంచి, భక్తులకు సకాలంలో అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.పంచగవ్య ఉత్పత్తుల తయారీతో పాటు, ఇండెంట్ ప్రకారం సరఫరా చేయడం, ఉత్పత్తి విస్తరణపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు శరత్. ఈ పంచగవ్య ఉత్పత్తుల అమ్మకాలను టీటీడీ సమాచార కేంద్రాల ద్వారా మరింత పద్ధతిగా నిర్వహించేందుకు కార్యాచరణ చేపడుతున్నామన్నారు. హెర్బల్ టూత్ పౌడర్, హెర్బల్ ఫేస్ ప్యాక్, హెర్బల్ సోప్, హెర్బల్ షాం, పూనందిని గౌ ఆర్క్, లాగ్స్, చూర్ణం, నాసల్ డ్రాప్స్, హెర్బల్ ఫ్లోర్ క్లీనర్, ధూప్ స్టిక్స్, ధూప్ కోన్స్, విభూది వంటి ఉత్పత్తులు తయారు చేస్తున్నామన్నారు.ఈ పంచగవ్య ఉత్పత్తులను కోయంబత్తూరుకు చెందిన ఆశీర్వాద్ ఆయుర్వేద సంస్థ సాంకేతిక సహకారంతో టీటీడీ తయారు చేస్తోందన్నారు. పంచగవ్య ఉత్పత్తుల వల్ల కలిగే ప్రయోజనాలపై భక్తులకు అవగాహన కల్పించేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నామన్నారు. భక్తులకు ఎక్కువ డిమాండ్ ఉన్న ఉత్పత్తులను గుర్తించి వాటి ఉత్పత్తిని మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు శరత్. ఈ ఉత్పత్తులపై విస్తృత ప్రచారం కూడా చేపడుతున్నామన్నారు.తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు అలిపిరి వద్ద ఏర్పాటు చేసిన లగేజి డిపాజిట్ కౌంటర్ పనితీరును టీటీడీ ఈవో ఎం రవిచంద్ర పరిశీలించారు. టీటీడీ సివిఎస్వో కేవీ మురళీకృష్ణ తో కలిసి టీటీడీ ఈవో తనిఖీలు నిర్వహించారు. భక్తులు అలిపిరి నుంచి కాలినడకన తిరుమలకు వెళ్లే సమయంలో తమ లగేజిని కౌంటర్‌లో డిపాజిట్ చేయగా, వాటిని భద్రంగా తిరుమలకు తరలించే విధానంపై అధికారులు ఈవోకు వివరించారు. లగేజి డిపాజిట్ చేసిన వెంటనే ఆటోమేటిక్‌గా రూపొందే క్యూఆర్ కోడ్‌తో కూడిన రసీదు భక్తులకు అందజేస్తున్నట్లు తెలిపారు. సాధారణ రోజుల్లో సుమారు 6 వేల బ్యాగులు, ప్రత్యేక పర్వదినాల్లో 10 వేల వరకు బ్యాగులు తిరుమలకు భద్రంగా రవాణా చేస్తున్నట్లు అధికారులు వివరించారు. అనంతరం ఈవో లగేజి కౌంటర్‌లో ఏర్పాట్లను పరిశీలించి, భక్తులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు.

# ఏపీలో పూర్వీకుల నుంచి వచ్చిన స్థలాలను ఈజీగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.. పూర్తి వివరాలివే



అమరావతి : ఏపీలో పూర్వీకుల నుంచి వారసత్వంగా వస్తున్న వ్యవసాయేతర స్థలాల రిజిస్ట్రేషన్‌కు చిక్కుముడులు వీడాయి. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ స్థలాలను ఈజీగా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ఇకపై రిజిస్ట్రేషన్‌కు రెవెన్యూ శాఖ సర్టిఫికెట్ అవసరం లేదు. సెల్ఫ్ డిక్లరేషన్ ఇస్తే సరిపోతుందని ఏపీ ప్రభుత్వం తెలిపింది.. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారసత్వంగా పూర్వీకుల నుంచి వచ్చే వ్యవసాయేతర స్థలాల రిజిస్ట్రేషన్లకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఈ భూముల రిజిస్ట్రేషన్‌లకు సంబంధించిన వివాదాలకు పరిష్కరించేందుకు కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ మేరకు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయేతర (నాన్ యూఎల్‌బీ) స్థలాలకు సంబంధించి రిజిస్ట్రేషన్‌కు రెవెన్యూ శాఖ సర్టిఫికెట్ తప్పనిసరి కాదని తెలిపారు. అయితే స్థలం యజమానులు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. రాష్ట్రంలోని అన్ని రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రభుత్వం జారీ చేసిన ఈ మార్గదర్శకాలను అమలు చేయాలని ఆదేశించారు.చాలామందికి వారసత్వంగా పూర్వీకుల నుంచి వ్యవసాయేత భూములు వచ్చాయి. అయితే భూముల రిజిస్ట్రేషన్ చేసేందుకు హక్కు ఉన్నట్లు వీరి ఎలాంటి ఆధారాలు లేవు. అందుకే భవిష్యత్తులో చిక్కులు ఎదురవ్వకుండా రెవెన్యూ అధికారుల నుంచి యాజమాన్య హక్కు ఉన్నట్లుగా పొజిషన్ సర్టిఫికెట్ తీసుకురమ్మని రిజిస్ట్రార్లు అడుగుతున్నారు. అయితే రెవెన్యూ శాఖ నుంచి సర్టిఫికెట్ తీసుకోవడం ఇబ్బంది అవుతోంది. అందుకే ఈ ఇబ్బందులకు పరిష్కారంగా, వివాదాలను నివారించేందుకు ప్రభుత్వం కొత్తగా మార్గదర్శకాలను జారీ చేసింది.అంతేకాదు ఈ భూముల (గ్రామీణ ప్రాంతాల్లో పూర్వీకుల నుంచి సంక్రమించిన వ్యవసాయేతర స్థలాలు) రిజిస్ట్రేషన్ సమయంలో ఇంకో సూచన చేశార. అంతేకాదు ఈ ఆస్తి వారసత్వంగా వచ్చిందని, ఇతరులకు హక్కు లేదని, నిషేధిత జాబితా (22ఏ)లో లేదని కచ్చితంగా డాక్యుమెంట్‌లో స్పష్టంగా ప్రస్తావించాలి. రిజిస్ట్రేషన్ చేయబోయే స్థలానికి పూర్తి హక్కుదారు తామేనని సెల్ఫ్ డిక్లరేషన్ కచ్చితంగా ఇవ్వాల్సిందే. ఒకవేళ రిజిస్ట్రేషన్ సమయంలో తప్పుడు సమాచారం ఇచ్చినట్లు తేలితే సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటారని ప్రభుత్వం హెచ్చరించింది. అంతేకాదు రిజిస్ట్రార్లు ఆధార్ ఆధారంగా బయోమెట్రిక్ ధ్రువీకరణ తప్పనిసరి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఒకవేళ కుటుంబ వివాదాలు, ప్రభుత్వ భూమి అనే అనుమానాలు వస్తే కనుక ఆ భూమి రిజిస్ట్రేషన్ నిలిపివేస్తారు.. ఆ అధికారం అధికారులకు ఇచ్చింది ప్రభుత్వం. మొత్తం మీద ఏపీ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో పూర్వీకుల నుంచి సంక్రమించిన వ్యవసాయేతర స్థలాల రిజిస్ట్రేషన్‌పై కీలక నిర్ణయం తీసుకుంది.

# తిరుమల శ్రీవారి భక్తులకు శుభవార్త.. మీ పిల్లలకు అక్షరాభ్యాసం చేయొచ్చు, 'అక్షర గోవిందం' పథకం

అమరావతి : టీటీడీ అక్షర గోవిందం పేరుతో సరికొత్త కార్యక్రమాన్ని ప్రారంభించనుంది. తిరుపతిలోని శ్రీవకుళమాత ఆలయంలో పిల్లలకు అక్షరాభ్యాసం చేసేందుకు అవకాశం కల్పిస్తారు. ఇటీవల నిర్వహించిన టీటీడీ పాలకమండలి సమావేశంలో నిర్ణయం తస్నెకున్నారు. ముందు పైలట్ ప్రాజెక్టుగా అక్షర గోవిందం కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. అక్షర గోవిందం కార్యక్రమంలో భాగంగా టీటీడీ ఓ కిట్ కూడా అందిస్తోంది. ఈ కిట్‌లో మొత్తం ఏడు రకాల వస్తువులు ఉంటాయి.తిరుమల శ్రీవారి భక్తులకు టీటీడీ తీపికబురు చెప్పింది.. . తెలంగాణలోని బాసర జ్ఞానసరస్వతీదేవి ఆలయం తరహాలో వేంకటేశ్వరస్వామి మాతృమూర్తి శ్రీవకుళమాత సన్నిధిలో పిల్లలకు అక్షరాభ్యాసం చేసేందుకు అవకాశం కల్పించింది. తిరుపతిలోని ఆ ఏడుకొండలవాడి ఆశీస్సులతో శ్రీవకుళమాత ఆలయంలో అక్షరాభ్యాసం నిర్వహించేందుకు టీటీడీ కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టింది. బాసర ఆలయం తరహాలోనే తిరుపతిలోని వకుళమాత ఆలయంలో అక్షరాభ్యాసం చేసుకోవచ్చు. తొలుత పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలని నిర్ణయించింది. అక్షర గోవిందం పేరుతో మూడు నుంచి ఐదేళ్ల వయసున్న చిన్నారులకు అక్షరాభ్యాసం చేయొచ్చు.అక్షర గోవిందం ఈ ప్రాజెక్టును హిందూ ధర్మ ప్రచార పరిషత్ (హెచ్‌డీపీపీ) రూపొందించింది. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని టీటీడీ ఆధ్వర్యంలో అక్షరాభ్యాసంపై అధికారుల్ని కలిసి రిక్వెస్ట్ చేశారు. ఇటీవల టీటీడీ అధికారులు తిరుపతి శివారులో ఉన్న పేరూరు వకుళమాత ఆలయాన్ని సందర్శించారు. అనంతరం ఈ అక్షర గోవిందంపై పాలకమండలిలో చర్చించి అమలుకు నిర్ణయం తీసుకున్నారు. అయితే వకుళమాత ప్రధాన ఆలయం చిన్న కొండపై ఉండటంతో కీలక నిర్ణయం తీసుకున్నారు . పిల్లల అక్షరాభ్యాసం కోసం ప్రత్యామ్నాయంగా మరో స్థలాన్ని ఎంపిక చేశారు. వకుళమాత ఆలయానికి తూర్పు వైపున ఖాళీస్థలం ఉంది.. అక్కడ ఈ అక్షరాభ్యాసాలను నిర్వహించాలని నిర్ణయించారు. ఆలయం దగ్గర ఉన్న పుష్కరిణికి దగ్గర స్థలం అనువుగా ఉందని తేల్చారు. దీంతో అక్కడ శాశ్వత ప్రాతిపదికన మండపాన్ని కూడా నిర్మించనున్నారు.అక్కడ మండపాన్ని ఏర్పాటు చేసి వేంకటేశ్వరస్వామి, పద్మావతి, సరస్వతీదేవి విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు.



అక్కడే చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహిస్తారు. వకుళమాత ఆలయం దగ్గర అక్షరాభ్యాసం నిర్వహించిన తర్వాత పిల్లలకు 'అక్షర గోవిందం' పేరిట ఏడు వస్తువులతో కిట్ కూడా ఇస్తారు. వీటిలో పలక, బలపాల బాక్స్, శ్రీవారి అక్షతలు, అమ్మవారి కుంకుమ ప్యాకెట్లు, వినాయకుడు- సరస్వతీదేవి- శ్రీవేంకటేశ్వరస్వామితో కూడిన చిత్రపటం, ఆరు కంకణాలు, పటికబెల్లం (కలకండ) ప్రసాదం ప్యాకెట్ ఉంటాయి.తొలుత 300 కిట్లతో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించనున్నారు. అయితే ఈ కిట్లను ఉచితంగా ఇవ్వాలా, నామమాత్రపు రుసుము వసూలు చేయాలా అనేది క్లారిటీ రావాల్సి ఉంది. త్వరలోనే అక్షర గోవిందం ఈ ప్రాజెక్టును హెచ్‌డీపీపీ లేదా ఎస్వీ విద్యాదాన ట్రస్ట్ ద్వారా అమలు చేయనున్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# How He Studied In Bengaluru And Became Nepal PM?



Becoming a prime minister of the country requires years of political experience and facing extreme challenges at a personal and professional capacity. There are people who spend years and decades of their lives for this enrichment.But in the case of the new incoming prime minister of Nepal, Balan Shah, the story is very different.This 35 year old individual had done his graduation in the South Indian city of Bengaluru, India. Apparently, Balen Shah did his MTech in Structural Engineering at Nitte Meenakshi Institute, Bengaluru (2016-18).He went to his home country of Nepal, where he did rap songs and musical albums for a few years. These songs gained attraction on social media and YouTube, which ultimately generated a public image for him.This was followed by his political debut as the mayor of Kathmandu(2022-26) and the subsequent jump into mainstream politics. He quickly became one of the main runners for the Prime Minister position on behalf of the 4-year old RSP party in Nepal.Following a landslide victory in the March 5, 2026, general elections, Balen Shah's Rastriya Swatantra Party (RSP) secured a massive majority, capturing 124 of 165 directly elected seats. He is now bound to become the new prime minister of Nepal.From studying in Bengaluru, less than a decade ago to doing Youtube songs and then becoming the prime minister of the country, Balen Shah has had a quick turnaround. This is largely due to the social media campaigns that he successfully ran which attracted the Gen Z folk. The crucial challenge for him is going to be uproot the corrupt Nepal administration now.

## Amidst War Conditions, Indian Rupee Crashes All Time Low!

It is already known that the existing conflict situation in Iran has started to deteriorate due to the aggressive measures taken by the United States administration. This has now started to affect the Indian currency and let us have a look into the story.The Indian rupee has slipped to a new record low against the US dollar, touching around 92.5 per dollar in the latest trading session. The sharp fall reflects growing pressure on the currency due to global economic uncertainty and increased demand for the US dollar in international markets.Currency traders say the rupee has been weakening mainly because of rising crude oil prices, persistent foreign fund outflows, and stronger demand for the dollar from importers.Since India imports a large portion of its crude oil requirements, higher oil prices increase the demand for dollars, putting additional pressure on the rupee.Market analysts also point to global geopolitical tensions and fluctuations in US interest rate expectations as key factors influencing the currency movement. When investors move money into safer assets such as the dollar, emerging market currencies like the rupee tend to weaken.The fall to 92.5 marks one of the weakest levels ever recorded for the Indian currency, raising concerns about its impact on inflation and import costs. A weaker rupee makes imports more expensive, particularly fuel and essential commodities, which could eventually affect domestic prices.The Reserve Bank of India is closely monitoring the situation and may intervene in the currency market if volatility increases further

## Tariffs Gone Case: What's Trump Doing Now?

United States, president, Donald Trump has created a problematic scenario for himself and his country with the imposition of tariff system. And now that he is facing the legal repercussions, he is coming up with an alternative plan.The administration of Donald Trump has begun a new process to potentially replace tariffs that were recently struck down by the US Supreme Court. The move marks a fresh attempt by the White House to maintain its aggressive trade policy aimed at protecting American industries.According to reports, the US government has launched new trade investigations under Section 301 of the Trade Act of 1974. These investigations will examine whether foreign countries are engaging in unfair trade practices that harm American manufacturers and workers.If such practices are confirmed, the administration could impose new import taxes or tariffs on those countries.The latest step comes after the US Supreme Court invalidated earlier tariffs that had been imposed using emergency economic powers. In response to the ruling, the administration is now exploring alternative legal routes to reintroduce similar trade measures.Officials said the investigation could focus on issues such as foreign government subsidies, excess manufacturing capacity, currency manipulation and forced labor concerns in some countries. The probes may take several months to complete before any final decision on tariffs is made.

## Is The Dubai Dream Over Forever?



As we had been extensively reporting earlier, Dubai had been one of the major global destinations for businessman and employment opportunities. This is due to the tax administration in the country, and also the security that it had been promising.Dubai, long marketed as a tax free haven and luxury destination for expatriates, is witnessing growing unease among residents after regional conflict tensions and strict government warnings over social media activity. Recent missile attacks linked to escalating hostilities in the Middle East have reportedly triggered alerts across parts of the Gulf, raising concerns among foreign residents living in the United Arab Emirates.While Dubai itself has largely remained operational and calm, the broader security environment has caused anxiety among expatriate communities who moved to the city seeking stability and economic opportunity. Authorities in the UAE have also issued strong warnings against sharing or filming videos of missile strikes, explosions, or military activity. Officials say such content could spread misinformation, create panic, or compromise national security.Under the country's cybercrime laws, individuals who record or post such footage online could face heavy fines, legal action, or even jail time. Reports indicate that at least one foreign tourist was detained after allegedly filming missile activity during the recent tensions. The incident has highlighted the strict digital regulations that exist in the Gulf nation.For years, Dubai has attracted influencers, entrepreneurs, and professionals with its tax advantages, safety reputation, and high standard of living. However, the combination of regional geopolitical tensions and strict information controls is prompting some expatriates to reconsider their long term plans in the city.

## Bad Use Of AI: Did It Help School Shooting?




It is becoming increasingly evident that artificial intelligence is becoming a part of our day-to-day life. Several people have already started to use AI platforms for their personal and professional choices. But at the same time, there are also the negative effects of this AI revolution.A major controversy has emerged in Canada after investigators revealed that the perpetrator of the deadly Tumbler Ridge school shooting had previously discussed violent plans with ChatGPT.The incident, which took place on February 10, 2026 in British Columbia, left eight people dead and more than two dozen injured, making it one of the country's worst school shootings in decades.Authorities identified the attacker as 18 year old Jesse Van Rootselaar, a former student of Tumbler Ridge Secondary School. Before carrying out the attack, the gunman allegedly used ChatGPT to describe violent scenarios and discuss ideas related to firearms and mass violence. These conversations were reportedly flagged by internal monitoring systems at the company months before the tragedy.According to reports, OpenAI employees had identified troubling activity and even debated whether to alert law enforcement. The suspect's account was eventually banned due to violent queries, but the activity was not reported to police at the time because it was judged not to meet the threshold for an imminent threat.After the shooting, victims' families filed a lawsuit alleging that the company had prior knowledge of the suspect's online behavior and failed to act. One of the victims, a 12 year old girl who survived with severe brain injuries, remains permanently disabled, according to court filings.The case has sparked a broader global debate about artificial intelligence safety and whether technology companies should be required to report potential threats detected on their platforms.

# Brutal Pakistani Shock To SunRisers: What's Happening?

As we had reported already last night, this order is as franchise, which owns the Hyderabad team in IPL has acquired an England team recently. But the shocking thing is that they have bought a Pakistani player for this England tournament, and this has become a huge controversy.A controversy has erupted after a Pakistan cricketer was picked by a franchise owned by the Sun Group, which also owns the IPL team Sunrisers Hyderabad. The development has triggered strong reactions among Indian cricket fans on social media.During the player auction for The Hundred, the Sun Group owned franchise Sunrisers Leeds signed Pakistan mystery spinner Abrar Ahmed. Reports suggest the spinner was bought for around £190000, which is roughly Rs 2.3 crore.The move quickly sparked debate online because Pakistani players have not participated in the Indian Premier League since 2009 due to political tensions between India and Pakistan.Since the Sun Group owns both the IPL side Sunrisers Hyder abad and the Hundred franchise




Sunrisers Leeds, some fans questioned how a Pakistan player could be signed by a team connected to an Indian IPL franchise.Critics on social media argued that the signing contradicts the long standing absence of Pakistani players from Indian cricket leagues. Some users even called for boycotts and criticised the franchise management.However, organisers of The Hundred clarified that the tournament does not impose nationality based restrictions on players. They stated that selections are made purely on cricketing merit and availabil ity.Despite the clarification, the signing has already turned into a major talking point among cricket followers in India.


## 400 Yrs Prison For Indians In H1B Fraud?



It is already known that the United States authorities have started to amplify the measures with regard to immigration reforms. Two Indian origin brothers in the United States have been convicted in a massive fraud case involving the misuse of the H 1B visa programme and healthcare schemes, and they could face prison sentences totaling hundreds of years.The brothers, Bhaskar Savani and Arun Savani, were found guilty by a federal jury in Pennsylvania for running a long running criminal enterprise that allegedly generated millions of dollars through multiple fraudulent operations .Investigators said the network, known as the Savani Group, carried out healthcare fraud, visa fraud, money laundering and tax related offences over several years.According to prosecutors, the group exploited the H 1B visa system by filing fraudulent visa petitions to bring foreign workers, many from India, to the United States.Once the workers arrived, some were allegedly forced to return part of their salaries or pay additional fees to the organisation, effectively exploiting their immigration status and dependence on employment.Authorities also accused the brothers of running a large scale Medicaid fraud scheme through a network of dental clinics.Investigators said the clinics billed the government healthcare programme for procedures that were either not performed, performed by unauthorised dentists, or billed using false provider information. The scheme reportedly caused losses of more than 30 million dollars.If given the maximum penalties, Bhaskar Savani could face up to 420 years in prison while Arun Savani could face up to 415 years. Sentencing in the case is expected later this year in a federal court.


## Shocking Data: How Many Indians Will Lose IT Jobs!

The IT sector has been the backbone of Indian economy for many years now, but this could go through a significant transition in the next few months due to the revolution of AI advancements.Concerns are rising in India's technology sector after reports suggested that artificial intelligence could threaten a significant number of IT jobs in the coming years. According to recent estimates, nearly 15 to 20 lakh professionals working in India's IT industry could face job disruptions as companies increasingly adopt AI driven automation.India's IT sector employs millions of engineers and software professionals and has been one of the country's largest job creators over the past two decades. However, rapid advancements in artificial intelligence and automation are beginning to change how companies operate, especially in areas such as coding, testing, data processing, and technical support.Many routine tasks that were earlier handled by entry level programmers and support engineers are now being automated using AI tools. Experts warn that the biggest impact could be on low level and repetitive roles, particularly in outsourcing services that depend heavily on manual processes.Some projections suggest that up to two million jobs in India's tech sector could be affected over time if automation accelerates and companies restructure their workforce around AI driven systems.At the same time, industry analysts note that AI may not only



eliminate jobs but also create new opportunities. Demand is rising for professionals skilled in artificial intelligence, machine learning, data science, and advanced software engineering. Companies are increasingly encouraging employees to reskill and adapt to AI based technologies. Overall, experts believe the future of India's IT workforce will depend largely on how quickly professionals upgrade their skills to match the rapidly evolving AI driven technology landscape.


## War Effects: Rs 23 Lakh Crore Gone in Hours!




The highly sensational war between Iran and United States has started to show negative effects on the Indian economy, and this is reflecting in the Indian stock market. The ongoing conflict has resulted in a severe crash in the markets.Middle East war tensions have triggered massive losses in global financial markets, wiping out nearly Rs. 23.44 lakh crore in market value within a short period. The sharp fall reflects investor panic as geopolitical uncertainty continues to rise.Global stock markets witnessed heavy selling after reports of escalating conflict and missile exchanges in the region. Investors rushed to pull money out of equities and shift towards safer assets such as gold and government bonds. This sudden shift caused a sharp drop in major stock indices across several countries.The impact was also visible in Indian markets. Benchmark indices such as the BSE Sensex and Nifty 50 saw declines as investors reacted cautiously to the global situation. Analysts say geopolitical tensions often trigger volatility because markets dislike uncertainty and investors prefer to protect their capital during crises.Experts warn that prolonged conflict could further impact crude oil prices, global trade, and investor confidence. Rising oil prices may increase inflation pressure in many countries, including India, which relies heavily on crude imports.Market analysts note that such sharp corrections are common during geopolitical crises. However, they also point out that markets usually stabilise once the situation becomes clearer or diplomatic efforts begin to reduce tensions.For now, investors across the world remain cautious as they closely monitor developments in the conflict zone, with fears that further escalation could lead to additional economic shocks in global markets.

రాయల్ జర్నలిజం
RNI : APBIL/2023/86665
ROYAL JOURNALISM







# సంజూ, అభిషేక్ కాదు.. క్రికెటర్ ఆఫ్ ద ఇయర్‌గా అతనే!



భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) 'క్రికెటర్ ఆఫ్ ఇయర్' అవార్డుకు టీమిండియా టెస్ట్, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఎంపికైనట్లు తెలుస్తోంది. ఆదివారం జరిగే బీసీసీఐ నమన్ అవార్డుల ప్రదానోత్సవంలో శుభ్‌మన్ గిల్ ఈ పురస్కారం అందుకోనున్నాడని జాతీయ మీడియా పేర్కొంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 గెలిచిన భారత జట్టులో లేకపోయినా.. టెస్ట్, వన్డే ఫార్మాట్‌లో శుభ్‌మన్ గిల్ నిలకడైన ప్రదర్శనతో పరుగుల మోత మోగించడంతో ఈ అవార్డుకు ఎంపికైనట్లు తెలుస్తోంది. 2024-25 సీజన్‌లో టెస్ట్‌ల్లో శుభ్‌మన్ గిల్ 983 పరుగులు చేశాడు. ఇంగ్లండ్ పర్యటనలో 70 సగటుతో ఏకంగా 754 రన్స్ చేశాడు. వన్డేల్లో 490 పరుగులు సాధించిన గిల్.. ఛాంపియన్స్ ట్రోఫీలో 188 పరుగులతో సత్తా చాటాడు. మొత్తం మీద ఈ రెండు ఫార్మాట్లలో గిల్ 49 సగటుతో రన్స్ చేశాడు. ఇందులో ఏడు సెంచరీలు, మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. భారత్ గెలిచిన 2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో గిల్ కీలక పాత్ర పోషించారు. ఈ టోర్నీలో గిల్ 188 పరుగులు చేశాడు. అంతర్జాతీయ టీ20ల్లో శుభ్‌మన్ గిల్ విఫలమైనా.. ఐపీఎల్‌లో మాత్రం దుమ్మురేపాడు. గుజరాత్ టైటాన్స్ తరఫున 50 సగటుతో 650 రన్స్ చేశాడు. శుభ్‌మన్ గిల్ ఈ ప్రతిష్టాత్మక పురస్కారానికి ఎంపికవ్వడం ఇది రెండో సారి. 2022-23 సీజన్‌లో కూడా అతనికి ఈ అవార్డ్ దక్కింది. రోహిత్ శర్మ వారసుడిగా టెస్ట్,వన్డే కెప్టెన్సీ బాధ్యతలు అందుకున్న శుభ్‌మన్ గిల్.. జట్టును అద్భుతంగా నడిపించాడు. టీమిండియా మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్‌ను కల్నల్ సీకే నాయుడు లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరించనున్నారు .2024 టీ20 ప్రపంచకప్‌ను గెలిపించడంతో పాటు భారత క్రికెట్‌కు చేసిన విశేషమైన కృషికి ఈ అవార్డును ప్రకటించారు. అండర్ 19 ప్రపంచకప్ గెలిచిన ఆయుష్ మాత్రేకు బెస్ట్ డొమెస్టిక్ ఆల్‌రౌండర్ అవార్డు దక్కనుంది. దేశవాళీ క్రికెట్‌లో ముంబై క్రికెట్ అసోసియేషన్‌కు ఉత్తమ అసోసియేషన్ అవార్డు దక్కనుంది.

# సన్ రైజర్స్ టీమ్ లో పాకిస్తాన్ స్టార్ క్రికెటర్: కావ్యా మారన్ సడన్ సర్ ప్రైజ్



ఐపీఎల్ ఫ్రాంఛైజీ సన్‌రైజర్స్ హైదరాబాద్ సంచలనాలకు తెర తీసింది. ఏకంగా పాకిస్తాన్ స్టార్ క్రికెటర్ తో కాంట్రాక్ట్ ను కుదుర్చుకుంది. దీని విలువ 2.34 కోట్ల రూపాయలు. ఇంకొద్ది రోజుల్లో ఐపీఎల్ ప్రారంభం కాబోతోన్న ప్రస్తుత పరిస్థితుల్లో సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంఛైజీ యాజమాన్యం పాకిస్తాన్ క్రికెటర్ తో ఒప్పందం కుదుర్చుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆ పాకిస్తాన్ క్రికెటర్.. అబ్రార్ అహ్మద్. స్టార్ లెగ్ స్పిన్నర్. అతన్ని 1,90,000 పౌండ్లతో కొనుగోలు చేసింది సన్ రైజర్స్ హైదరాబాద్ మేనేజ్మెంట్. భారత కరెన్సీలో దీని విలువ 2.34 కోట్ల రూపాయలు. ఫ్రాంఛైజీ ఓనర్ కావ్యా మారన్ స్వయంగా అతన్ని జట్టులోకి తీసుకుంది. అతని ట్రాక్ రికార్డును ఆధారంగా చేసుకుని, భారీ మొత్తాన్ని వెచ్చించడానికీ వెనుకాడలేదు. ఈ కాంట్రాక్ట్ ప్రకారం- అబ్రార్ అహ్మద్.. సన్‌రైజర్స్ లీడ్స్ తరఫున ఆడాల్సి ఉంటుంది. ది హండ్రెడ్ లీగ్ టోర్నమెంట్ కోసం అతన్ని జట్టులో వినియోగించుకుంటుంది. హండ్రెడ్ లీగ్స్ కోసం ప్రస్తుతం మెగా వేలం పాట కొనసాగుతోంది. కావ్యా మారన్ స్వయంగా ఇందులో పాల్గొన్నారు. సన్ రైజర్స్ లీడ్స్ హెడ్ కోచ్, ఇతర సపోర్టింగ్ స్టాఫ్ దీనికి హాజరయ్యారు. నిజానికి పాకిస్తాన్ ఆటగాళ్లను ఎవరినీ కూడా ఐపీఎల్ టోర్నమెంట్ కోసం తీసుకోకూడదు. ఈ నిబంధన హండ్రెడ్ లీగ్స్ కు వర్తించదు. అందుకే కావ్యా మారన్ ఎటువంటి భేషజాలకూ పోకుండా అబ్రార్ అహ్మద్ ను జట్టులోకి తీసుకుంది. ప్రపంచ టీ20 లీగ్‌లలో పాక్ ఆటగాళ్లను తీసుకోకూడనే సంప్రదాయానికి ఆమె తెరదించారు. 27 ఏళ్ల లెగ్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ పాకిస్థాన్ తరఫున 46 టెస్టులు, 28 వన్డేలు, 52 టీ20లు ఆడాడు. ఇటీవల జరిగిన 2026 టీ20 ప్రపంచ కప్‌లో శ్రీలంకతో జరిగిన చివరి సూపర్ 8 దశ మ్యాచ్‌లో 3 వికెట్లకు 23 పరుగులతో అద్భుత ప్రదర్శన చేశాడు. పాకిస్థాన్ సూపర్ లీగ్, బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్, మేజర్ లీగ్ క్రికెట్ ఆడిన అనుభవం అతనికి ఉంది. యూరప్‌లో టీ20 లీగ్‌లో ఆడటం ఇదే తొలిసారి. అతని భాగస్వామ్యం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఆమోదంపై ఆధారపడి ఉంటుంది.

# అందాల రాశిఖన్నా కొత్త గేమ్ ప్లాన్ అదుర్స్!



సినిమా ఇండస్ట్రీలో ఎవరి లక్కు ఎప్పుడు ఎలా కలసి వస్తుందో..ఎవరి అదృష్టం ఎలాంటి మలుపులు తిప్పుతుందో చెప్పడం కష్టం. ఎంత టాలెంట్ ఉన్నా ఇక్కడ కాలం కలిసి రాక, అదృష్టం లేకపోతే కష్టమే. ఆవగింజంత అదృష్టం ఉన్నా అందమెక్కే రోజులివి. అదే లేక టాలెంట్‌ని నమ్ముకుని ఇప్పటికీ సక్సెస్ కోసం ఏళ్లతరబడి ఎదురు చూస్తున్న వాళ్లెందరో..ఆ జాబితాలో ఉన్న హీరోయిన్ రాశిఖన్నా. స్టార్ హీరోయిన్ కావాల్సిన క్వాలిటీస్ అన్నీ ఉన్నా ఇప్పటికీ ఆ జాబితాలో చేరలేకపోతోంది. హీరోయిన్‌గా స్టార్ అనిపించుకోవడం కోసం యుద్ధం చేస్తూనే ఉంది. 2014లో -ఊహలు గుసగుసలాడే- సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైన ఈ ఢిల్లీ సోయగం సినిమాల్లోకి యాక్సిడెంటల్‌గానే ఎంట్రీ ఇచ్చింది. ఐఏఎస్ ఆఫీసర్ కావాలన్న కలతో ఢిల్లీ లేడీ శ్రీరామ్ కాలేజీలో చేరిన రాశిఖన్నా అనుకోకుండా యాడ్ ఫిల్మ్‌లలో నటిస్తూ బాలీవుడ్ మూవీ -మద్రాస్‌కేఫ్-తో సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చేసింది. తెలుగులో -ఊహలు గుసగుసలాడే-తో పరిచయమై తొలి సినిమాతోనే హిట్‌ని సొంతం చేసుకుని ఇండస్ట్రీ వర్గాల దృష్టిని ఆకర్షించింది. 22 ఏళ్ల కెరీర్‌లో తెలుగు, తమిళ భాషల్లో కలిపి ఏడంటే ఏడే సక్సెస్‌లని సాధించింది. కానీ స్టార్ డమ్‌ని, స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశాల్ని సొంతం చేసుకోలేక ఇప్పటికీ రేసులో వెనకబడే ఉంది. నాగశౌర్య టు మాస్ మహారాజా రవితేజ వంటి టైర్ టు హీరోల సినిమాల్లో నటించిందే కానీ స్టార్స్, సూపర్ స్టార్స్ తో కలిసి నటించే అవకాశాన్ని మాత్రం దక్కించుకోలేకపోతోంది. ఇన్నాళ్లుకు రాశిఖన్నా ఫేట్ మారే టైమ్ వచ్చినట్టుగా తెలుస్తోంది. తన కెరీర్‌ని ఎనలైజ్ చేసుకున్న రాశిఖన్నా తాజాగా కొత్త గేమ్ ప్లాన్‌ని రెడీ చేసుకుని అందుకు తగ్గట్టుగా సినిమాలని ఎంచుకుంటున్నట్టుగా తెలుస్తోంది. ఇండస్ట్రీలోకి ప్రవేశించి ఏళ్లు గడుస్తున్నా భారీ స్టార్లతో నటించే అవకాశాన్ని దక్కించుకోలేక రేసులో వెనకబడిపోయింది. అయితే ఇప్పుడు -ఉస్తాద్ భగత్‌సింగ్-లో చేస్తున్న రాశి తన గేమ్ ప్లాన్‌ని మార్చుకున్నట్టుగా తెలుస్తోంది. పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తున్న -ఉస్తాద్ గబ్బర్ సింగ్- మార్చి 19న భారీ స్థాయిలో రిలీజ్ అవుతున్న విషయం తెలిసిందే. ఇందులో శ్రీలీలతో కలిసి రాశిఖన్నా నటించింది. ఈ మూవీతో మంచి బ్రేక్ లభిస్తుందని భావిస్తున్న రాశీ ప్రస్తుతం బన్నీ నటిస్తున్న భారీ పాన్ ఇండియా మూవీని టార్గెట్‌గా పెట్టుకుని ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా తమిళ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ ఓ భారీ పాన్ ఇండియా మూవీకి శ్రీకారం చుడుతున్న విషయం తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా భారీ స్థాయిలో నిర్మించనున్న ఈ మూవీలో నటించడం కోసం రాశీఖన్నా ఇటీవలే డైరెక్టర్ లోకేష్ కనగరాజ్‌ని కలిసిందట. ఇందులోని ఓ ముఖ్యమైన రోల్ కోసం రాశిఖన్నాని అనుకుంటున్నారట. తాజాగా కలిసిన రాశిఖన్నా దర్శకుడు లోకేష్ కనగరాజ్‌తో ఈ ప్రాజెక్ట్ గురించి చర్చించినట్టుగా ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తోంది. త్వరలో దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రానుందని తెలిసింది. అదే జరిగితే రాశిఖన్నా కెరీర్ బిగ్ టర్న్ తీసుకున్నట్టే.

# విజయ్, త్రిష.. అర్జున్ పోస్ట్ వెనుక అర్థమేంటి?

కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ దళపతి, సీనియర్ బ్యూటీ త్రిష.. రిలేషన్ షిప్ లో ఉన్నారనే వార్తలు గత కొంతకాలంగా సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీస్తున్నాయి. ఇద్దరూ కలిసి కనిపించిన కొన్ని సందర్భాలు వైరల్ కావడంతో వారి వ్యక్తిగత జీవితాలపై అనేక ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో తాజాగా తమిళ నటుడు అర్జున్ దాస్ పెట్టిన ఒక క్రిప్టిక్ ఇన్ స్టాగ్రామ్ స్టోరీ కొత్త అనుమానాలకు తావిచ్చింది. తమిళ సినిమాల్లో విలన్ పాత్రలతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న అర్జున్ దాస్ ఇటీవల తన ఇన్ స్టాగ్రామ్ స్టోరీలో ఎమోషన్ తో కూడిన ఒక మెసేజ్ షేర్ చేశారు. "ఎవరినైనా ఎంతో ప్రేమిస్తే... చివరికి వాళ్లు మన హృదయాన్ని పగలగొడితే... అప్పుడు ఎలా ముందుకు సాగాలి?" అంటూ రాసుకొచ్చారు. అంతే కాకుండా.. దానికి హార్ట్ బ్రేక్ ఎమోజీని యాడ్ చేయడం గమనార్హం. అయితే అర్జున్ దాస్ ఇన్ స్టాగ్రామ్ స్టోరీ ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతోంది. దీంతో ఆయన పోస్ట్ వెనుక ఉన్న అసలు అర్థం ఏమిటి అనే దానిపై చర్చ మొదలుపెట్టారు అనేక మంది నెటిజన్లు. ముఖ్యంగా ఇటీవల విజయ్, త్రిషల గురించి వస్తున్న వార్తల నేపథ్యంలో ఆ పోస్ట్ ను చాలా మంది ఆ యాంగిల్ లో నరేట్ చేయడం ప్రారంభించారు. ఇటీవల విజయ్, త్రిష కలిసి కనిపించిన కొన్ని సందర్భాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో ఇద్దరి మధ్య స్నేహం కంటే ఎక్కువ సంబంధం ఉందనే ప్రచారం మళ్లీ ఊపందుకుంది. అయితే ఆ వార్తలపై విజయ్ గానీ, త్రిష గానీ ఇప్పటివరకు ఎక్కడ.. ఎలాంటి విధంగా రెస్పాండ్ అవ్వలేదు. అయినప్పటికీ ఆ విషయం మాత్రం అభిమానుల మధ్య చర్చగా కొనసాగుతోంది. దీంతో అర్జున్ దాస్ పెట్టిన భావోద్వేగ పోస్ట్ మరింత ఆసక్తిని రేకెత్తించింది. కొందరు నెటిజన్లు ఆ పోస్ట్ ను విజయ్ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలతో లింక్ చేస్తున్నారు. అర్జున్ దాస్ విజయ్ కు సన్నిహితంగా ఉండటంతో ఆయన ఆ విధంగా సిగ్నల్ గా స్పందించి ఉండొచ్చని వారు ఇప్పుడు అభిప్రాయపడుతున్నారు. అయితే మరికొందరు మాత్రం ఆ ఊహాగానాలను పూర్తిగా కొట్టిపారేస్తున్నారు. అదే సమయంలో ఇప్పటివరకు అర్జున్ దాస్ తన పోస్ట్ కు అసలు కారణాన్ని వెల్లడించలేదు. దీంతో అభిమానులు మాత్రం దాని వెనుక ఉన్న నిజం ఏమిటి అన్న దానిపై ఇంకా డిస్కస్ చేస్తున్నారు. మొత్తానికి విజయ్, త్రిషల గురించి ఇప్పటికే చర్చ జరుగుతున్న సమయంలో అర్జున్ దాస్ చేసిన ఒక్క పోస్ట్ సోషల్ మీడియాలో ఆసక్తికరమైన డిబేట్ కు కారణమైంది. మరి ఆయన ఆ విషయంపై స్పష్టత ఇస్తేనే ప్రస్తుతం చక్కర్లు కొడుతున్న ఊహాగానాలకు తెరపడే అవకాశం ఉంది. మరేం జరుగుతుందో వేచి చూడాలి.



# ఓటీటీలోకి వచ్చేసిన కపుల్ ఫ్రెండ్లీ.. ఆ ట్విస్ట్ కే భారీ హైప్!



యంగ్ హీరో సంతోష్ శోభన్, మాజీ మిస్ ఇండియా మానస వారణాసి జంటగా నటించిన యూత్‌ఫుల్ డ్రామా 'కపుల్ ఫ్రెండ్లీ' ఎట్టకేలకు ఓటీటీలోకి అడుగుపెట్టింది. వాలెంటైన్స్ డే సందర్భంగా థియేటర్లలో సందడి చేసిన ఈ సినిమా, ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. అయితే ఈ సినిమా విడుదల విషయంలో ఓటీటీ సంస్థ ఒక ఆసక్తికరమైన ట్విస్ట్ ఇవ్వడంతో ఇప్పుడు సోషల్ మీడియాలో దీనిపైనే చర్చ జరుగుతోంది. థియేటర్లలో పాజిటివ్ టాక్ తెచ్చుకున్న ఈ సినిమా, డిజిటల్ ఆడియన్స్‌ను ఏవిధంగా ఆకట్టుకుంటుందో తెలుసుకుందాం..ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'అమెజాన్ ప్రైమ్ వీడియో'లో కపుల్ ఫ్రెండ్లీ సినిమా ఈరోజు నుండే అందుబాటులోకి వచ్చేసింది. అయితే ఇక్కడే ఒక వింతైన విషయం చోటు చేసుకుంది. సాధారణంగా ఏదైనా సినిమా మల్టీ లాంగ్వేజస్‌లో రిలీజ్ అయితే, ఒకే వీడియో ఫైల్‌లో రకరకాల ఆడియో ట్రాక్స్ ఇస్తుంటారు. ఇక కానీ ఈ సినిమా విషయంలో ప్రైమ్ వీడియో ప్రతి భాషకు విడివిడిగా వర్షన్లను రిలీజ్ చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇంకా ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. తెలుగు వర్షన్‌లోనే కన్నడ ఆడియోను కూడా నిశ్శబ్దంగా యాడ్ చేశారు. మిగిలిన భాషల వర్షన్లు కూడా త్వరలోనే అందుబాటులోకి వస్తాయని తెలుస్తోంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. నెల్లూరుకు చెందిన శివ (సంతోష్ శోభన్) ఒక బడ్డింగ్ ఆర్కిటెక్ట్. కెరీర్‌లో రాణించాలనే కలతో చెన్నై చేరుకున్నప్పటికీ, సరైన ప్రాజెక్టు దొరకక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుంటాడు. రోజువారీ ఖర్చుల కోసం బైక్ పూలింగ్ చేసే క్రమంలో, సాఫ్ట్‌వేర్ ఉద్యోగం కోసం వెతుకుతున్న చిత్తూరు అమ్మాయి మిత్ర (మానస వారణాసి) పరిచయమవుతుంది. ఇక పరిస్థితుల ప్రభావంతో వీరిద్దరూ ఒకే ఇంట్లో కలిసి ఉండాల్సి రావడంతో, ఆ సాన్నిహిత్యం కాస్తా ప్రేమగా మారి లివింగ్ రిలేషన్‌కు దారితీస్తుంది. అంతా సవ్యంగా సాగి, పెళ్లి చేసుకోవాలనుకుంటున్న తరుణంలో వారి జీవితాల్లో ఎదురైన ఊహించని మలుపు ఏంటి? ఇక అసలు ఒకే ఇంట్లో ఉండాల్సిన ఆ వింత పరిస్థితి ఎందుకు వచ్చింది? చివరకు వీరి ప్రేమ కథ పెళ్లి పీటల దాకా ఎలా చేరింది? అనేదే ఈ చిత్రంలోని అసలు సిసలైన కథాంశం. అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా ఒక ఫీల్ గుడ్ రొమాంటిక్ డ్రామాగా ప్రేక్షకులను అలరించింది. సంతోష్ శోభన్ తన సహజ సిద్ధమైన నటనతో ఆకట్టుకోగా, మానస వారణాసి తన గ్లామర్ మరియు యాక్టింగ్‌తో మెప్పించింది. ఇక ముఖ్యంగా ఆదిత్య రవీంద్రన్ అందించిన సోల్ ఫుల్ మ్యూజిక్, సినిమాలోని ఆహ్లాదకరమైన విజువల్స్ యూత్‌ను బాగా ఆకర్షించాయి. రాజీవ్ కనకాల, యోగి బాబు, గోపరాజు రమణ వంటి నటులు తమ సపోర్టింగ్ రోల్స్‌తో సినిమాకు బలాన్ని చేకూర్చారు. ఈ ఫీల్ గుడ్ ఎంటర్టైనర్ ఇప్పుడు ఇంట్లోనే కూర్చుని చూసే సౌలభ్యం రావడంతో సినిమా ప్రేమికులు ఖుషీ అవుతున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM